# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 11 సంచిక : 145 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 27 సెప్టెంబర్ 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:11 Issue : 145 27-09-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## ఈసీ ప్రకటనతో అపోహలకు తెరపడింది:

### సీఎం చంద్రబాబు
### ఢిల్లీలో కీలక సమావేశంతో క్లారిటీ ఇచ్చిన ఈసీ



అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)లో కమిషనర్ల మధ్య విభేదాలు తలెత్తాయంటూ వచ్చిన వార్తలపై ముఖ్యమంత్రి నారా

- తరువాయి 2లో..

---

## గోదావరిలో పెరుగుతున్న
# వరద ఉద్ధృతి..
## ధవళేశ్వరం వద్ద అప్రమత్తత



అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో గోదావరి నది ఉద్ధృతి క్రమంగా పెరుగుతూ వస్తోంది. రాజమహేంద్రవరం సమీపంలోని ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటిమట్టం వేగంగా మారుతుండటంతో జలవనరుల శాఖ అధికారులు, ప్రభుత్వం అప్రమత్తమయ్యాయి. శనివారం నాటికి బ్యారేజీ వద్దకు వస్తున్న మరియు బయటకు

- తరువాయి 2లో..

---

## వేటకు వెళ్లలేని మత్స్యకార కుటుంబాలకు
# 50 కేజీల బియ్యం ఇవ్వాలి

- భారీ వర్షాలు, ఉత్తరాంధ్ర వరద పరిస్థితిపై సీఎం సమీక్ష
- రిజర్వాయర్లను నింపడం... వనరులకు నీళ్లు మళ్లించడంపై దృష్టి
- ప్రకాశం బ్యారేజీ ఎగువ, దిగువన కొత్త బ్యారేజీల ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లాలని సూచన
- భారీ వర్షాలతో వివిధ రిజర్వాయర్లల్లో 21 టీఎంసీల మేర నీటి మట్టాలు పెరిగాయని అధికారుల వెల్లడి



అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో నదులు, రిజర్వాయర్లలో పెరిగిన ప్రవాహాలు, ముంపు పరిస్థితులపై శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో నివాస ప్రాంతాలు జలమయం కావడం, పంటలు ముంపునకు గురైన పరిస్థితి, తీసుకుంటున్న సహాయక, పునరావాస చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ఐదు రోజులుగా సముద్రంలోకి వేటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న మత్స్యకార కుటుంబాలకు ఉచితంగా 50 కేజీల బియ్యం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సహాయాన్ని అందించేందుకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో ఎగువనున్న రాష్ట్రాల నుంచి ప్రస్తుతం పెద్దగా ప్రవాహాలు లేవని, స్థానికంగా వస్తున్న వరద నీటి కారణంగానే ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్థానికంగా వచ్చే వరద నీటిని పూర్తి స్థాయిలో నిల్వ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. అలాగే పులిచింతల-ప్రకాశం బ్యారేజీ మధ్యన ఓ కొత్త బ్యారేజీ నిర్మాణం అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. దీంతో పాటు ప్రకాశం బ్యారేజీ దిగువన కూడా ఇంకో బ్యారేజీ నిర్మించాల్సిన అవసరాన్ని గతంలోనే ఆలోచన చేసిన విషయాన్ని సీఎం గుర్తు

- తరువాయి 2లో..

---

## 'సర్' నోటీసులపై ఈసీ కీలక ప్రకటన..
# వ్యక్తిగత హాజరు అవసరం లేదు!

- సర్ నోటీసులపై ఈసీ కీలక ప్రకటన
- అత్యవసరమైతే తప్ప వ్యక్తిగత హాజరు అవసరం లేదు
- కొత్త ఓటర్లు నిరంతర నమోదు ప్రక్రియ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు
- 20 రాష్ట్రాల్లో ఇప్పటికే ఓటరు జాబితా సవరణ పూర్తి
- ఫారం-6 డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సమర్థించిందని వెల్లడి




ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్లకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక ఊరటనిచ్చింది. ఓటర్లు వ్యక్తిగత విచారణకు హాజరు కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. బీఎల్వోలే ఓటర్ల ఇంటికి

- తరువాయి 2లో..

---

# మన్మోహన్‌కు 'భారతరత్న' ఇవ్వాలి
## ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

- హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ
- పీవీ, మన్మోహన్ వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని వ్యాఖ్య
- మౌనాన్ని భాషగా మార్చి గొప్ప పాలన అందించారని ప్రశంస



మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు దేశ అత్యున్నత పౌర పురస్కారం 'భారతరత్న' ప్రకటించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, విప్రో సర్కిల్ వద్ద మన్మోహన్ సింగ్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మౌనాన్ని తన భాషగా మార్చుకుని, దేశానికి అద్భుతమైన పాలన అందించిన

- తరువాయి 2లో..

---

# పరవాడ ఫార్మాసిటీలో ఏపీ పీసీబీ తనిఖీలు

- ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కదిలిన ఏపీ పీసీబీ
- పలు ప్రాంతాల్లో నమూనాల సేకరణ.. శుద్ధి చేయని వ్యర్థాలు వర్షపు నీటి కాలువల్లోకి విడుదల చేసినట్టు గుర్తింపు
- ఫార్మాసిటీ పరిధిలోని 95 పరిశ్రమలకు షోకాజ్ నోటీసులు



అనకాపల్లి, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

అనకాపల్లి జిల్లా, పరవాడ ఫార్మాసిటీ సమీపంలోని డ్రెయిన్లు, వర్షపు నీటి కాలువల్లో నల్లటి రంగుతో కూడిన నీరు ప్రవహిస్తోందని, దుర్వాసన వస్తుందని శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లోని ఓ అకౌంట్‌లో పోస్ట్ అయిన వీడియోపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందించారు. ఆ ప్రాంతంలో పర్యటించి వాస్తవ పరిస్థితులపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఏపీ పీసీబీ అధికారులను ఆదేశించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో వీడియో ఆధారంగా ఆయా ప్రాంతాల్లో మురుగు కాలువల్లో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు తనిఖీలు చేపట్టారు. శుద్ధి

- తరువాయి 2లో..

---

## తాగు నీటి నాణ్యతపై జాగరూకత...
### ప్రజారోగ్య పరిరక్షణకు ప్రథమ ప్రాధాన్యం

**సీపీడబ్ల్యూఎస్ పథకాల నిర్వహణ, పర్యవేక్షణ పటిష్టం చేయాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశం**

అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



గ్రామీణ ప్రాంతాలకు సురక్షితమైన, నాణ్యమైన తాగు నీటిని నిరంతరాయంగా అందించే సమగ్ర రక్షిత తాగునీటి పథకాల నిర్వహణ, పర్యవేక్షణను పటిష్టపరచాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, గ్రామీణ నీటి సరఫరా శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర రక్షిత మంచి నీటి పథకాల నిర్వహణపై

- తరువాయి 2లో..

---

# రోజులుగా కరోనా కేసులు లేవు!

- ఆగస్టు 25 నుంచి శనివారం వరకు కొత్త కేసు నమోదు కాలేదు
- 94 రోజుల్లో 1,086 మందికి పరీక్షలు..
- 78 మందికి పాజిటివ్



అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ప్రస్తుతం క్రియాశీల కేసులు లేవు

రాష్ట్రంలో గత 33 రోజులుగా ఒక్క కొత్త కరోనా కేసు కూడా నమోదు కాలేదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఆగస్టు 25 నుంచి శనివారం వరకు కొత్త కేసులు నమోదు కాలేదని ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం క్రియాశీల కరోనా కేసులు ఏవీ లేవని వెల్లడించారు. జూన్ 24 నుంచి సెప్టెంబరు 25 వరకు 94 రోజుల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా 1,086 కరోనా నమూనాలను

- తరువాయి 2లో..

---

# వేట నిలిచినా.. మత్స్యకార కుటుంబాలకు భరోసా

- తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల ఉచిత బియ్యం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో బాధిత కుటుంబాలకు చేయూత
- బియ్యం పంపిణీకి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చాం: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తుఫాను హెచ్చరికలు, ప్రతికూల వాతావరణంతో వేట సాగక ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచిత బియ్యం మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సముద్రంలో వేటే జీవనాధారంగా ఉన్న మత్స్యకారులు ప్రతికూల వాతావరణంతో ఉపాధికి దూరమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఆయా కుటుంబాల పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే

- తరువాయి 2లో..

---

## ఏఐ ఆధారిత జీఎస్టీ అమలులో
# ఏపీ మోడల్ అద్భుతం

- మేం కూడా యథాతథంగా మా రాష్ట్రంలో అమలు చేస్తాం
- ఆసక్తి ప్రదర్శించిన ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం
- ఏపీ వాణిజ్య పన్నుల శాఖకు ప్రశంసలు
- ఛత్తీస్‌గఢ్‌కు సాంకేతిక సహకారం అందించాలని విజ్ఞప్తి




అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

జీఎస్టీ అమలును సమర్థవంతంగా నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ అమలు చేస్తున్న కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) ఆధారిత ఎండ్ టు ఎండ్ ట్యాక్స్ సొల్యూషన్స్ విధానం దేశంలోని పలు రాష్ట్రాలను ఆకట్టుకుంటోంది. ఈ విధానాన్ని తమ రాష్ట్రాల్లోనూ అమలు చేయడానికి ఆయా రాష్ట్రాలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఇందులో భాగంగా పలు రాష్ట్రాలకు చెందిన పన్నుల శాఖ ప్రతినిధుల

- తరువాయి 2లో..

---

## ఏపీలో గురుకుల పాఠశాలలో
# ఫుడ్ పాయిజన్..
## 20 మంది విద్యార్థులకు అస్వస్థత

అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)



వైఎస్సార్ కడప జిల్లాలో చోటుచేసుకున్న ఆహార కలుషితం ఘటన తీవ్ర కలకలం రేపింది. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతా ప్రమాణాలు, భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వైఎస్సార్ కడప జిల్లా తొండూరులోని గురుకుల పాఠశాలలో అపశ్రుతి చోటుచేసుకుంది. పాఠశాలలో అందించిన భోజనం వికటించడంతో దాదాపు 20 మంది విద్యార్థులు ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యారు. భోజనం చేసిన విద్యార్థులకు తీవ్రమైన వాంతులు, విరేచనాలు కావడంతో వారు తీవ్ర ఇబ్బంది పడ్డారు. అప్రమత్తమైన ఉపాధ్యాయులు మరియు సిబ్బంది వెంటనే బాధితులను చికిత్స నిమిత్తం తొండూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు విద్యార్థులకు ప్రత్యేక పర్యవేక్షణలో వైద్యం అందిస్తున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, పాఠశాలలో వండిన ఆహారం కలుషితం కావడమే ఈ అనారోగ్యానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. విద్యార్థులు కోలుకుంటున్నట్లు సమాచారం. ఈ ఘటనపై విద్యాశాఖ అధికారులు మరియు స్థానిక యంత్రాంగం ఆరా తీస్తోంది.

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# 24 వేలకుపైగా కుటుంబాలకు ఇళ్ల పట్టాలు

**అమరావతి సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

**పేదలకు పట్టాభిషేకంలో భాగంగా కూటమి ప్రభుత్వం మరో ప్రతిష్టాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. ఈ నెల 30వ తేదీన విజయవాడలో ఇళ్ల క్రమబద్ధీకరణ పట్టాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్ధిదారులకు అందించనున్నారు. విశాఖ తరహాలోనే విజయవాడలోనూ భారీ ఎత్తున 24,057 కుటుంబాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరణ పట్టాలను పంపిణీ చేయనున్నారు. విజయవాడలో దశాబ్దాల క్రితం ఇచ్చిన ఎన్టీఆర్ పట్టాలకు సంపూర్ణ హక్కులు కల్పించి, లబ్ధిదారులకు క్రమబద్ధీకరణ పట్టాలు అందించనున్నారు. తద్వారా ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇటీవల విశాఖలో రూ.8,874 కోట్ల విలువైన భూమిపై 28,445 కుటుంబాలకు సంపూర్ణ హక్కులు కల్పిస్తూ సీఎం చంద్రబాబు క్రమబద్ధీకరణ పట్టాలు అందించారు. ఇప్పుడు విజయవాడలో రూ.9,800 కోట్ల విలువైన భూమిపై 24,057 కుటుంబాలకు పట్టాలు ఇవ్వనున్నారు.**

ఈ పట్టాల ద్వారా ఒక్కో కుటుంబానికి సుమారు రూ.40 నుంచి రూ.45 లక్షల వరకు లబ్ధి చేకూరే అవకాశం ఉందని ప్రభుత్వం పేర్కొంది. ఎన్టీఆర్ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలతో పాటు కృష్ణా జిల్లా పరిధిలోని గన్నవరం నియోజకవర్గం కలిపి మొత్తం ఎనిమిది నియోజకవర్గాల్లోని 15 మండలాల పరిధిలో లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులతో పట్టాలు అందించనున్నారు. విజయవాడ తూర్పు, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, గన్నవరం, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల పరిధిలోని కుటుంబాలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందనున్నాయి. ముఖ్యంగా విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో కొండలపై ఇళ్లు నిర్మించుకుని దశాబ్దాలుగా పట్టాల కోసం ఎదురుచూస్తున్న వారికి ఈ నిర్ణయం కీలకంగా మారనుంది. కొండ ప్రాంతాల్లో నివసించే ప్రజలు తమ ఇళ్లకు శాశ్వత భద్రత, భవిష్యత్తుకు భరోసా కల్పించేలా క్రమబద్ధీకరణ పట్టాలు ఇవ్వాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారు.

ఇటీవల జరిగిన జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశంలోనూ ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులు ఇళ్ల పట్టాల క్రమబద్ధీకరణ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారుల దశాబ్దాల కలను నిజం చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మొత్తం 617 ఎకరాల్లోని 29.86 లక్షల చదరపు గజాల స్థలంపై లబ్ధిదారులకు సంపూర్ణ హక్కులు కల్పించనున్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇవ్వనున్న భూముల మార్కెట్ విలువ సుమారు రూ.24,297 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. సామాజిక వర్గాల వారీగా చూస్తే బీసీ వర్గాలకు చెందిన 12,093 కుటుంబాలు, ఓసీలకు చెందిన 6,130 కుటుంబాలు, ఎస్సీ వర్గానికి చెందిన 4,546 కుటుంబాలు, ముస్లిం బీసీలకు చెందిన 955 కుటుంబాలు, ఎస్టీ వర్గానికి చెందిన 333 కుటుంబాలు ఈ పట్టాల




ద్వారా లబ్ధి పొందనున్నాయి.

**నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులు**

- విజయవాడ తూర్పు: 7,990
- విజయవాడ పశ్చిమ: 7,465
- విజయవాడ సెంట్రల్: 5,815
- గన్నవరం: 602
- జగ్గయ్యపేట: 1,135
- మైలవరం: 981
- నందిగామ: 54
- తిరువూరు: 15

ఈ క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీతో దశాబ్దాలుగా ఇళ్లపై పూర్తి హక్కుల కోసం ఎదురుచూస్తున్న వేలాది కుటుంబాలకు ఉపశమనం లభించనుంది. విజయవాడలో నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని పేద కుటుంబాలకు శాశ్వత భద్రత కల్పించే కీలక ఘట్టంగా ప్రభుత్వం పేర్కొంటోంది. కాగా, ఇప్పటికే విశాఖపట్నం వేదికగా పెద్ద సంఖ్యలో పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన విషయం విదితమే..

## ఈసీ ప్రకటనతో అపోహలకు తెరపడింది:

చంద్రబాబు నాయుడు స్పందించారు. ఇవాళ ఓ కీలక సమావేశం సందర్భంగా ఈసీ ఇచ్చిన ఏకగ్రీవ ప్రకటనతో అన్ని అపోహలకు తెరపడిందని ఆయన పేర్కొన్నరు. మన రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను ఈ ప్రకటన మరోసారి స్పష్టం చేసిందని ఎక్స్ వేదికగా శనివారం ఆయన పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై నెలకొన్న వివాదం తాజాగా ఈసీ వివరణతో ముగిసిందని తెలిపారు. స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియలపై ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరమని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబిస్తాయని, బలమైన ప్రజాస్వామ్యంలో గెలుపును, ఓటమిని సమానంగా, హుందాగా స్వీకరించడమే నిజమైన నాయకత్వ లక్షణమని హితవు పలికారు. రాజ్యాంగ సంస్థలను గౌరవించడం అత్యంత ముఖ్యమని, భారత ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పార్టీలకు అతీతంగా నాయకులందరి ఉమ్మడి బాధ్యత అని ఆయన గుర్తుచేశారు.

**సంయుక్త ప్రకటనతో వివాదానికి ముగింపు**

కాగా, గత కొద్ది రోజులుగా తమ మధ్య తీవ్ర విభేదాలు ఉన్నాయంటూ వస్తున్న ఊహాగానాలకు భారత ఎన్నికల సంఘం పూర్తిస్థాయి కమిషన్ శనివారం తెరదించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి న్యూఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో సమావేశమయ్యారు. అనంతరం ముగ్గురూ కలిసి ఉన్న ఫోటోతో పాటు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశారు. కమిషన్ అంతర్గత పనితీరు, ఓటర్ల జాబితా సవరణ, సాంకేతిక వ్యవస్థలపై వస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.

**వివాదానికి నేపథ్యం ఇదే..**

ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన పలు నిర్ణయాలపై కమిషనర్లు సంధు, జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారంటూ సెప్టెంబర్ 23న ఓ ప్రముఖ ఆంగ్ల పత్రికలో కథనం ప్రచురితమైంది. ఈ కథనం దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపింది. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల సంఘం పనితీరుపై సందేహాలు వ్యక్తం చేస్తూ, మరింత పారదర్శకత అవసరమని డిమాండ్ చేశాయి. ఈ నేపథ్యంలోనే పూర్తిస్థాయి కమిషన్ సంయుక్తంగా స్పందించి, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేసింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కోసం 2025 జూన్ 24న జారీ చేసిన ఆదేశాలను ముగ్గురు కమిషనర్లు ఏకగ్రీవంగా ఆమోదించారని ఈసీ తన ప్రకటనలో పేర్కొంది. ఆ తర్వాత కార్యక్రమ షెడ్యూళ్లను కూడా ఏకాభిప్రాయంతోనే విడుదల చేశామని తెలిపింది. ఈ ఆదేశాలను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని గుర్తుచేసింది. నిర్ణయాలన్నీ సమష్టిగా, సంస్థాగత విధివిధానాలను అనుసరించే తీసుకుంటామని కమిషన్ స్పష్టం చేసింది.

## గోదావరిలో పెరుగుతున్న వరద ఉధ్ధృతి..

వెళ్తున్న నీటి ప్రవాహం (ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో) 5 లక్షల క్యూసెక్కులుగా నమోదైంది. ఇదే పరిస్థితి కొనసాగితే ఈ రాత్రికి మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో పరీవాహక జిల్లాల యంత్రాంగాన్ని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. ముఖ్యంగా పోలవరం, తూర్పుగోదావరి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల అధికారులను అప్రమత్తం చేసి, తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లంక గ్రామాల ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నదిలోకి స్నానాలకు వెళ్లడం, చేపల వేట వంటి సాహసాలకు పోవద్దని హెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద నీరు చేరిన రోడ్లపై రాకపోకలు సాగించవద్దని కోరారు. మరోవైపు, కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తుంగభద్ర నదిపై ఉన్న సుంకేసుల డ్యామ్‌కు వరద ప్రవాహం క్రమంగా వస్తోంది. ప్రస్తుతం ప్రాజెక్టులోకి 2,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతుండగా, నేటి సాయంత్రానికి డ్యామ్ పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యమైన 1.2 టీఎంసీలకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ వరద ఉధృతి మరో వారం రోజుల పాటు కొనసాగవచ్చని భావిస్తున్నారు. అలాగే, విశాఖపట్నం జిల్లాలో గత నాలుగు రోజులుగా భారీ వర్షాలు కురుస్తుండగా, సగటున 33.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది.

## వేటకు వెళ్లలేని మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం ఇవ్వాలి

చేసుకున్నారు. ఈ రెండు బ్యారేజీల నిర్మాణానికి గతంలో రూపొందించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. రెండు ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. హిర మండలం లిఫ్ట్ ప్రాజెక్టుకు విద్యుత్ సౌకర్యం కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇరిగేషన్, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులు సమన్వయంతో తక్షణమే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. లిఫ్ట్ పనులను పూర్తి చేసి వంశధార నీటిని హిర మండలం రిజర్వాయర్‌లోకి తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వివిధ జిల్లాల్లో రిజర్వాయర్లను నింపేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా సీఎం సమీక్షించారు. తాజా వర్షాలతో రాష్ట్రంలో వర్షపాతం లోటు 50 శాతం నుంచి 31 శాతానికి తగ్గిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కోస్తాంధ్రలో ప్రస్తుతం 19.80 శాతం, రాయలసీమలో 42 శాతం వర్షపాతం లోటు ఉన్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని, అయితే ఉత్తరాంధ్రలో ఎగువ ప్రాంతాల నుంచి నదుల్లోకి నీటి ప్రవాహాలు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం ఆదేశించారు.

**రిజర్వాయర్లల్లో నీటి మట్టాలు... బేసిన్ల వారీ ప్రవాహాలపై సీఎం ఆరా**

ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ రిజర్వాయర్లల్లో నీటి మట్టాలు ఎలా ఉన్నాయి..? అలాగే వివిధ నదుల పరీవాహక ప్రాంతాల్లో ప్రవాహాల వివరాలను సీఎం చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాలు కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 29 రిజర్వాయర్లల్లో నీటి మట్టాలు పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సెప్టెంబర్ 23వ తేదీన ఆయా రిజర్వాయర్లలో నీటి మట్టాలు 101 టీఎంసీలు ఉండగా... 26వ తేదీ నాటికి 21 టీఎంసీలు మేర నీటి మట్టాలు పెరిగాయని ఇరిగేషన్ అధికారులు చెప్పారు. ఉత్తరాంధ్రలోని 11 ప్రాజెక్టుల పరిధిలో సుమారు 5 టీఎంసీల మేర నీటి మట్టాలు పెరిగాయని తెలిపారు. ఇక కాకినాడ, పోలవరం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పల్నాడు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లోని 18 రిజర్వాయర్ల పరిధిలో సుమారు 16 టీఎంసీల మేర నీటి మట్టాలు పెరిగాయని అధికారులు వెల్లడించారు. పెరిగిన ఈ నీటి మట్టాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక వివిధ బేసిన్లల్లోని ప్రవాహాల విషయానికొస్తే... కృష్ణా, గోదావరి, నాగావళి, వంశధార బేసిన్లల్లో నీటి ప్రవాహాలు గతంతో పోల్చుకుంటే పెరిగాయని అధికారులు వివరించారు. ఉత్తరాంధ్రలో నదుల ప్రవాహాలు, ముంపు పరిస్థితిని మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా జిల్లాల్లోని రిజర్వాయర్లలోకి వస్తున్న నీటి ప్రవాహాలు, నిల్వ పరిస్థితిని ఇరిగేషన్ అధికారులు వివరించారు. వంశధార పరివాహక ప్రాంతంలో గోట్టా బ్యారేజీకి సెప్టెంబరు 20న 7,214 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 25న 47,100 క్యూసెక్కులకు పెరిగిందని అధికారులు తెలిపారు. నాగావళి పరివాహక ప్రాంతంలోని నారాయణపురం ఆనకట్టకు ఇన్‌ఫ్లో 2,100 నుంచి 49,800 క్యూసెక్కులకు పెరిగిందని, మద్దువలస ప్రాజెక్టులో గతంలో 918 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంటే.. ప్రస్తుతం 18 వేల క్యూసెక్కుల మేర నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు. దీంతో మద్దువలస ప్రాజెక్టులో నీటి నిల్వ నీటి నిల్వ 1.61 టీఎంసీల నుంచి 2.79 టీఎంసీలకు చేరిందని వివరించారు.తోటపల్లి బ్యారేజీకి కూడా భారీగా ప్రవాహం వచ్చిందని తెలిపారు. ఈ బ్యారేజీ వద్ద గతంలో 2,484 క్యూసెక్కుల నీటి ప్రవాహాలు ఉండగా... ప్రస్తుతం 23,250 క్యూసెక్కుల మేర ప్రవాహం ఉందని అధికారులు వెల్లడించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లలోనూ నీటి మట్టాలు పెరిగాయని అధికారులు తెలిపారు. సెప్టెంబరు 20న 11.67 టీఎంసీలుగా ఉన్న డొంకరాయి రిజర్వాయర్ నిల్వ సెప్టెంబర్ 25వ తేదీ నాటికి 15.78 టీఎంసీలకు చేరిందని, సీలేరు (గుంటవాడ) రిజర్వాయర్‌లో నిల్వ 1.52 నుంచి 3.90 టీఎంసీలకు పెరిగిందని వివరించారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద భారీగా ప్రవాహాలు నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఇక్కడ సెప్టెంబర్ 20వ తేదీన 1.20 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంటే... ఈ నెల 25వ తేదీ నాటికి ఆ ప్రవాహాలు 3.50 లక్షల క్యూసెక్కులకు చేరిందని అధికారులు వెల్లడించారు. సెప్టెంబరు 20న ప్రకాశం బ్యారేజీకి 8,187 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 25న అది 40,521 క్యూసెక్కులకు పెరిగినట్లు తెలిపారు. మున్నేరుకు వచ్చే ప్రవాహం కూడా 3,210 నుంచి 9,000 క్యూసెక్కులకు పెరిగిందని వివరించారు. పెరిగిన ప్రవాహాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. ఓవైపు సహాయక చర్యలపై దృష్టి పెడుతూనే.. మరోవైపు రిజర్వాయర్లకు నీటని మళ్లించే అంశంపై దృష్టి సారించాలన్నారు. అలాగే చిన్న, మధ్య తరహా నీటి వనరులను కూడా నింపాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి వినియోగం ఉండాలని.. అలాగే నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ సహా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు ఈ టెలీకాన్ఫరెన్సులో పాల్గొన్నారు.

## 'సర్' నోటీసులపై ఈసీ కీలక ప్రకటన..

### వ్యక్తిగత హాజరు అవసరం లేదు!

వచ్చి అవసరమైన డాక్యుమెంట్లను తీసుకుంటారని వివరించింది. కొన్ని ప్రత్యేక, అసాధారణ పరిస్థితుల్లోనే వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి సమావేశమై పలు అంశాలపై స్పష్టతనిచ్చారు. సవరణ ప్రక్రియలో భాగంగా ఫారం–6కు జతపరిచే డిక్లరేషన్‌ను సుప్రీంకోర్టు సైతం సమర్థించిందని ఈ సందర్భంగా ఈసీ గుర్తుచేసింది. బీహార్, పశ్చిమ బెంగాల్‌తో సహా ఇప్పటికే 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తయిందని ఎన్నికల సంఘం వెల్లడించింది. జాబితాలో పేర్లు లేని వారు, యువత, తొలిసారి ఓటు హక్కు పొందిన వారు నిరంతర నమోదు ప్రక్రియ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని సూచించింది. ఇందుకోసం సంబంధిత నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిని (జు=ఉ) సంప్రదించాలని, త్వరలో ప్రత్యేక నమోదు కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని పేర్కొంది. ఇటీవల గోవాలో 97 మంది అర్హులైన ఓటర్ల పేర్లు తుది జాబితాలో గల్లంతైన ఉదంతంపై ఈసీ స్పందిస్తూ, బూత్ స్థాయి అధికారులతో ఇంటింటి సర్వే చేయిస్తున్నామని తెలిపింది. గల్లంతైన వారిలో ఇప్పటికే 81 మంది ఫారం–6 ద్వారా తిరిగి దరఖాస్తు చేసుకున్నారని గోవా సీఈవో వివరించారు. ఎన్నికల కమిషనర్లు క్యాబినెట్ సెక్రటరీకి రాసిన లేఖపై తలెత్తిన ఊహాగానాలపై కూడా ఈసీ స్పష్టత ఇచ్చింది. సదరు లేఖ ఎన్నికల సంఘానికి డిప్యుటేషన్‌పై వచ్చిన ఒక అధికారి పనితీరుకు సంబంధించినదని, అంతే తప్ప ఈసీ లేదా ఐటీ శాఖల విధానపరమైన అంశాలకు దానికి ఎలాంటి సంబంధం లేదని వివరించింది.

## మన్మోహన్‌కు 'భారతరత్న' ఇవ్వాలి

### ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

గొప్ప రాజనీతిజ్ఞుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. అంతటి మహనీయుడికి భారతరత్న ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చొరవ తీసుకుని మన్మోహన్ సింగ్‌ను భారతరత్నతో సత్కరించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలకు అతీతంగా మేధావులను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్‌ల దార్శనికత వల్లే దేశంలో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, దాని ఫలితంగానే నేడు ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటివి రూపుదిద్దుకున్నాయని పేర్కొన్నారు. భూసేకరణ చట్టాన్ని తీసుకువచ్చి, భూనిర్వాసితుల అంగీకారాన్ని తప్పనిసరి చేసిన ఘనత మన్మోహన్ సింగ్ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ జీవితం నేటి 'జెన్–జెడ్' సహా అన్ని తరాలకు స్ఫూర్తిదాయకమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి. రమణ, రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరవాడ ఫార్మాసిటీలో ఏపీ పీసీబీ తనిఖీలు

చేయని వ్యర్థాలతో కూడిన నీటిని వర్షపు నీటి కాలువల్లోకి విడుదల చేసినట్టు, ఆ పరిసరాల్లో దుర్వాసనకు కారణమైన ఆరోపణలపై వివరణ కోరుతూ ఫార్మాసిటీ పరిధిలోని అన్ని పరిశ్రమలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. మొత్తం 95 కంపెనీలకు ఏపీపీసీబీ నుంచి నోటీసులు జారీ అయ్యాయి.

**వ్యర్థాల నిర్వహణ డిజిటలీకరణకు ఆదేశం**

ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు షోకాజ్ నోటీసులతోపాటు పలు దిద్దుబాటు చర్యలు కూడా తప్పనిసరిగా అమలు చేయాలని ఏపీపీసీబీ పరిశ్రమలకు ఆదేశించింది. వర్షపు నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేయాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మురుగునీరు లేదా కలుషిత నీటిని పరిశ్రమల వెలుపలికి విడుదల చేయకుండా చూడాలని, ఎఫ్లుయెంట్, ప్రమాదకర వ్యర్థాలను క్రమం తప్పకుండా శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం, అవసరమైన ఫ్లక్బర్లను ఏర్పాటు చేసి ఆన్‌లైన్ మానిటరింగ్ నిర్వహించడం, తేదీ, సమయం నమోదయ్యే విధంగా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం, శుద్ధి చేసిన వ్యర్థాలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని కనీసం ఆరు నెలల పాటు భద్రపరచడం, కన్‌సెంట్ టు ఆపరేట్ (జుఉ), హాజర్డస్ వేస్ట్ అనుమతుల నిబంధనలను కచ్చితంగా పాటించడం వంటి చర్యలను కాలుష్య నియంత్రణ మండలి సూచించింది. అక్రమంగా మురుగునీరు, ప్రమాదకర వ్యర్థాలు, ఉప ఉత్పత్తుల వంటి వాటిని విడుదల చేస్తున్నట్లు నిర్ధారణ అయితే ఆయా పరిశ్రమలపై పర్యావరణ నిబంధనలను అనుసరించి తగిన చర్యలు తీసుకుంటామని ఏపీపీసీబీ హెచ్చరించింది. షోకాజ్ నోటీసుకు స్పందించేందుకు పరిశ్రమలకు ఏడు రోజుల గడువు ఇచ్చారు. నిర్దేశిత సమయంలో సంతృప్తికరమైన వివరణ ఇవ్వాలని పేర్కొంది. పై చర్యలను వివరిస్తూ ఒక నివేదికను ఏపీపీసీబీ ఉప ముఖ్యమంత్రివర్యుల వారి కార్యాలయానికి పంపింది

## తాగు నీటి నాణ్యతపై జాగరూకత...

గ్రామీణ నీటి సరఫరా విభాగం ఉన్నతాధికారులతో సమీక్షించారు. సీపీడబ్ల్యూఎస్ పథకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజారోగ్యానికి సంబంధించిన అంశాల్లో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించరాదని ఉప ముఖ్యమంత్రివర్యులు స్పష్టం చేశారు. ముఖ్యంగా తాను గుర్తించిన ఫిల్టర్ ఛాంబర్లు, బెడ్ల నిర్వహణకు సంబంధించి పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు పలు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 512 సీపీడబ్ల్యూఎస్ పథకాల ద్వారా 11,221 నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరా జరుగుతోందని, సుమారు 1.65 కోట్ల మంది ప్రజలు ఈ పథకాలపై ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి పథకం పరిశుభ్రంగా, సురక్షితంగా, పూర్తి సామర్థ్యంతో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పథకాలపై గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ అధికారులు, జెడ్పీ సీఈవోలు సంయుక్తంగా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. నీటి వనరులు, శుద్ధి కేంద్రాలు, పంప్ హౌస్‌లు, ఓవర్ హెడ్ సర్వీస్ రిజర్వాయర్లు, పైప్‌లైన్లు, వాల్వులు తదితర మౌలిక వసతుల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. వేసవి నిల్వ ట్యాంకులను పూర్తి సామర్థ్యంతో నిర్వహించడంతో పాటు వాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, జంతువులు, కాలుష్య కారకాలు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. లీకేజీలు, విద్యుత్ సంబంధిత లోపాలు, మౌలిక సదుపాయాల దెబ్బతినడం వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.

**ఫిల్టర్ బెడ్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి**

తాగు నీటి నాణ్యత పరిరక్షణలో ఫిల్టర్ బెడ్లు కీలకమని ఉప ముఖ్యమంత్రివర్యులు పేర్కొన్నారు. ఫిల్టర్ హౌస్‌లను అత్యంత పరిశుభ్రంగా నిర్వహించాలని ఆదేశించారు. కప్పలు, బల్లులు, ఎలుకలు, పాములు, కీటకాలు వంటి జీవులు ఫిల్టర్ బెడ్లలోకి ప్రవేశించకుండా అన్ని ఓపెనింగ్‌లకు రక్షణ వలలు ఏర్పాటు చేయాలని సూచించారు. శుద్ధి చేసిన నీటి నాణ్యతను భౌతిక, రసాయన, బ్యాక్టీరియాలజికల్ ప్రమాణాల ప్రకారం నిరంతరం పరీక్షించాలని, ఏవైనా వ్యత్యాసాలు గుర్తిస్తే వెంటనే సరిదిద్దే చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. వెంటిలేటర్లు, ఓవర్‌ఫ్లో పైపులు, డ్రెయిన్ అవుట్‌లెట్లకు తుప్పు పట్టని మెష్ స్క్రీన్లు అమర్చాలని, ఫిల్టర్ మీడియాను నిర్దేశిత మందం మరియు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించాలని, అవసరమైన మేరకు స్క్రాపింగ్, బ్యాక్‌వాషింగ్, శుభ్రపరిచే పనులు క్రమం తప్పకుండా చేపట్టడంతో పాటు ఇన్‌లెట్, అవుట్‌లెట్ వ్యవస్థలు, చానెల్స్, పైప్‌లైన్లు, వాల్వులు, వాష్‌వాటర్ వ్యవస్థలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచనలు చేశారు. ఫిల్టర్ హౌస్ పరిసరాలను నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగా ఉంచాలి. నిర్వహణ అవసరాలకు సంబంధించిన వాటిని మినహాయించి ఇతర రసాయనాలు, వ్యర్థ పదార్థాలు లేదా పరికరాలను ఫిల్టర్ హౌస్‌లలో నిల్వ చేయవద్దని చెప్పారు. పైకప్పులు, గోడలు, ప్లాట్‌ఫామ్‌లు, మెట్లు, గ్రేటింగ్‌లు, నిచ్చెనలు వంటి నిర్మాణ భాగాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని పేర్కొన్నారు. వీటితోపాటు నీటి వనరులు, వాటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా, కాలుష్య రహితంగా ఉంచాలని, వేసవి నిల్వ ట్యాంకులను (ాబఎవవతీ శ్ీతీఖప్రవ ఖఅఎం) తగిన సామర్థ్యంతో నింపి నిర్వహించడంతో పాటు ట్యాంకుల కట్టలను బలోపేతం చేసి, జంతువులు, పశువులు, ఇతర కాలుష్య కారకాలు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పంచాయతీ అభివృద్ధి అధికారులు నీటి నాణ్యత పర్యవేక్షణను క్రమం తప్పకుండా నిర్వహించి, పరీక్షల ఫలితాలను వాటర్ క్వాలిటీ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి సీపీడబ్ల్యూఎస్ పథకానికి సంబంధించిన నిర్వహణ రికార్డులు, తనిఖీ నివేదికలు, మరమ్మతుల వివరాలు సక్రమంగా నిర్వహించాలని, నిర్దేశిత ప్రమాణాలు పాటించిన తర్వాత మాత్రమే చెల్లింపులను సిఫారసు చేయాలని స్పష్టం చేశారు. తాగునీటి నాణ్యత, ప్రజారోగ్యం, భద్రత, నిరంతర సరఫరాకు సంబంధించిన లోపాల సవరణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రివర్యులు అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ కుటుంబానికి నమ్మకమైన తాగునీటి సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## రోజులుగా కరోనా కేసులు లేవు!

పరీక్షించామని మంత్రి తెలిపారు. వీటిలో 78 మందికి కరోనా నిర్ధారణ కాగా, 74 మంది కోలుకుని ఆసుపత్రుల నుంచి డిశ్చార్జి అయ్యారని చెప్పారు.

**94 రోజుల్లో 66 రోజులు కేసుల్లేవు**

ఈ 94 రోజుల వ్యవధిలో 66 రోజులు ఒక్క కరోనా కేసు కూడా నమోదు కాలేదని మంత్రి సత్యకుమార్ తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా కరోనా కేసులు సమూహంగా నమోదైన పరిస్థితి లేదని చెప్పారు. పరిస్థితి నిరంతర సమీపిస్తున్నామని తెలిపారు. జిల్లాల వారీగా అల్లూరి సీతారామరాజు 2, అనకాపల్లి 2, అనంతపురము 2, అన్నమయ్య 0, బాపట్ల 3, చిత్తూరు 2, డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ 1, తూర్పుగోదావరి 12, ఏలూరు 2, గుంటూరు 9, కాకినాడ 5, కృష్ణా 1, కర్నూలు 0, మార్కాపురం 0, నంద్యాల 0, ఎన్టీఆర్ 3, పల్నాడు 0, పార్వతీపురం మన్యం 2, పోలవరం 0, ప్రకాశం 0, శ్రీకాకుళం 1, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు 2, శ్రీ సత్యసాయి 0, తిరుపతి 1, విశాఖపట్నం 18, విజయనగరం 2, పశ్చిమగోదావరి 0, వైఎస్సార్ కడప 8

## వేట నిలిచినా.. మత్స్యకార కుటుంబాలకు భరోసా

స్పందించి ఉచిత బియ్యం అందించాలని నిర్ణయించారని తెలిపారు. ఆపద సమయంలో బాధితులకు సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని చెప్పారు. బియ్యం పంపిణీకి సంబంధించి జిల్లాల యంత్రాంగానికి అవసరమైన ఆదేశాలు ఇచ్చామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. తుఫాను ప్రభావిత తీర ప్రాంతాల్లో అర్హులైన మత్స్యకార కుటుంబాలన్నింటికీ ఈ సహాయం అందుతుందని స్పష్టం చేశారు. వేట నిలిచిపోయిన వేళ వారి కుటుంబాల ఆహార అవసరాలకు ఈ నిర్ణయం తోడ్పడుతుందని పేర్కొన్నారు. వాతావరణం అనుకూలించే వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. మత్స్యకారుల ప్రాణ రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రతికూల పరిస్థితుల్లో వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. లిపారాదీప్‌కు సురక్షితంగా చేరిన కాకినాడ మత్స్యకారుల పడవలి కాకినాడ నుంచి చేపల వేటకు వెళ్లిన మోటరైజ్డ్ పడవ శనివారం ఉదయం ఒడిశాలోని పారాదీప్‌కు సురక్షితంగా చేరుకున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పడవలో ఉన్న తొమ్మిది మంది మత్స్యకారులు క్షేమంగా ఉన్నారని వెల్లడించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో మత్స్యకారులు తమ భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.

## ఏఐ ఆధారిత జీఎస్టీ అమలులో ఏపీ మోడల్ అద్భుతం

బృందం ఏపీ వాణిజ్య పన్నుల శాఖ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కూడా తమ రాష్ట్రంలో ఏపీ మోడల్‌ను అమలు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేస్తోంది. దీనికోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర పన్నుల శాఖకు చెందిన ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖను సందర్శించి ఆ శాఖ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ మోడల్‌ను అధ్యయనం చేసింది. ఛత్తీస్‌గఢ్ ఐఆర్ఎస్ ప్రత్యేక కమిషనర్ తరన్నుమ్ వర్మ నేతృత్వంలో జాయింట్ కమిషనర్ నరేంద్ర వర్మ, డిప్యూటీ కమిషనర్లు హేమంత్ సిన్హా, ప్రకాశ్ గుప్తే, అసిస్టెంట్ కమిషనర్ పూర్వ గుప్తే, సిస్టమ్ అనలిస్ట్ రిధిమా శర్మ లతో కూడిన ప్రత్యేక బృందం మూడు రోజుల పాటు ఏపీలో అధ్యయనం చేసింది. ఈ బృందానికి రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ చీఫ్ కమీషనర్ బాబు ఏ సాదర స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ ప్రత్యేకతల గురించి వారికి వివరించారు. మూడు రోజుల పాటు ఈ బృందం ఐటీ, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, లీగల్ ఏఐ, కేస్ మేనేజ్మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్, పన్ను ఎగవేతల నిరోధక వ్యవస్థ, ఆదాయ వృద్ధి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, సాంకేతికత ఆధారిత క్షేత్రస్థాయి కార్యకలాపాల వంటి అంశాలపై చర్చలు జరపడంతో పాటు వాటిని అధ్యయనం చేశారు. తొలిరోజు ఐటీ, డీఏసీ విభాగంలో వాణిజ్య పన్నుల శాఖ అమలు చేస్తున్న ఐటీ, డేటా అనలిటిక్స్, ఏఐ కార్యక్రమాలపై ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృందానికి అవగాహన కల్పించారు. లీగల్ విభాగంలో ఆధ్వర్యంలో కేస్ మేనేజ్మెంట్, లిటిగేషన్ ట్రాకింగ్ న్యాయపరమైన కేసుల నిర్వహణలో ఏఐ వినియోగంపై సోదాహరణంగా వివరించారు. రెండవ రోజు ఎన్‌ఫోర్స్‌మెంట్, పన్ను ఎగవేత నిరోధక చర్యలు, ఆదాయ ధోరణులు, ఆదాయ వృద్ధి వ్యూహాలు, సెంట్రల్ రిజిస్ట్రేషన్ యూనిట్ (సీఆర్‌యూ) పనితీరుపై ప్రతినిధి బృందానికి వివరించారు. క్షేత్రస్థాయి పర్యటనలు, వాహనాల తనిఖీల కోసం రూపొందించిన మొబైల్ అప్లికేషన్లను, వాటి పనితీరు గురించి వివరించారు. ఏపీ వాణజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు ఏ మాట్లాడుతూ జీఎస్టీ చట్టం అమలులో కృత్రిమ మేధ వినియోగిస్తున్న విధానంపై సమగ్రంగా ఛత్తీస్ గఢ్ ప్రతినిధి బృందానికి వివరించారు. చట్టబద్ధమైన పన్నుల నిర్వహణ ప్రక్రియలో ఏఐ, అధునాతన డేటా అనలిటిక్స్‌ను అనుసంధానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. డేటాను సమగ్రంగా విశ్లేషించడం ద్వారా అది క్షేత్రస్థాయిలో అధికారులకు సహకరించడమే కాకుండా నిర్దేశిత లక్ష్యాలు సాధించడానికి, పన్ను ఎగవేతలను నిరోధించడానికి కూడా ఏఐ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. చట్టబద్ధమైన నిర్ణయాలను మాత్రం సంబంధిత అధికారులే తీసుకుంటారని స్పష్టం చేశారు.

**జీఎస్టీ విచారణలో ఎండ్ టు ఎండ్ ఏఐ ఆధారిత పరిష్కారం**

జీఎస్టీ కేసుల విచారణకు సంబంధించి ఏపీ వాణిజ్యపన్నుల శాఖ రూపొందించిన ఎండ్ టు ఎండ్ ఏఐ ఆధారిత పరిష్కారం ఛత్తీస్‌గఢ్ బృందాన్ని ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ప్రమాదకరమైన, క్లిష్టతరమైన పన్ను చెల్లింపుదారులను గుర్తించడానికి రిస్క్ పొఫైలింగ్, కేసుల ఎంపిక, కేసుల కేటాయింపు, డేటాలో వ్యత్యాసాలు, అనుమానాస్పద లావాదేవీల నమూనాలను గుర్తించడం, విచారణ విశ్లేషణతోపాటు జీఎస్టీ చట్టం, నిర్దేశిత విధానాలకు అనుగుణంగా చట్టబద్ధమైన నోటీసులు, సమాచార పత్రాలు, ఉత్తర్వుల ముసాయిదాలను రూపకల్పన వరకు సమస్తం ఈ ఏఐ సహకారంతో నిర్వహిస్తున్నామని బాబు ఏ వివరించారు. ఏఐని కేవలం డేటా విశ్లేషన సాధనంగా కాకుండా, జీఎస్టీ పరిపాలనా ప్రక్రియ మొత్తంలో సమగ్ర నిర్ణయ సహాయక వ్యవస్థగా వినియోగిస్తున్నట్లు ఆయన వివరించారు. పన్ను చెల్లింపుదారుల సమాచారం, రిస్క్ సూచికలు, గుర్తించిన వ్యత్యాసాలు, చట్టబద్ధమైన నిబంధనలను ఒకే వ్యవస్థలో అనుసంధానం చేయడం ద్వారా కేసుల ఎంపిక నుంచి దర్యాప్తు విశ్లేషణ, సంబంధిత దశల్లో అవసనరమైన చట్టబద్ధ పత్రాల ముసాయిదాల తయారీ వరకు అధికారులకు ఈ వ్యవస్థ సహాయపడుతుందని, తుది పరిశీలన, ఆమోదం మాత్రం సంబంధిత సమర్థ అధికారి ద్వారానే జరుగుతుందని వివరించారు.

**ఏపీ మోడల్ మేం కూడా అమలు చేస్తాం**

జీఎస్టీ నిర్వహణలో ఏఐని ఎండ్ టు ఎండ్ విధానంగా ఏపీ అమలు చేస్తున్న తీరును, రిస్క్ ఆధారిత కేసుల ఎంపిక, దర్యాప్తు, ముసాయిదాల తయారీ వంటి అంశలను ఒకే సమగ్ర విధానంలో అనుసంధానం చేసి అమలు చేస్తున్న తీరును ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృందం ప్రశంసించింది. పన్నుల నిర్వహణలో ఏఐ వినియోగంవల్ల కలిగే ప్రస్తుత ప్రయోజనాలు, బవిష్యత్తు అవకాశాలపై రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులు విస్తృతంగా చర్చించి అభిప్రాయలను పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపన్నుల శాఖ అభివృద్ధి చేసిన ఏఐ ట్యాక్స్ సొల్యూషన్స్‌ను తమ రాష్ట్రంలో యథాతథంగా అమలు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృందం తెలిపింది. దీనికి కావాల్సిన శిక్షణ, సామర్థ్య నిర్మాణంలో ఏపీ సహకారం కావాలని కోరింది

## జనసేన కండువా కప్పుకున్న అయితా బత్తుల సుభాషిణి



**అమలాపురం సెప్టెంబర్ 26 తెలుగు రాష్ట్రం న్యూస్:**

అమలాపురం రాజకీయాల్లో మరో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. గతంలో కాంగ్రెస్ పార్టీలో అమలాపురం నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా వ్యవహరించిన శుభషిని తాజాగా జనసేన పార్టీలో చేరడం స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది.... కాంగ్రెస్ పార్టీలో చురుకైన రాజకీయ పాత్ర పోషించిన ఆమె కొంతకాలం క్రితం ఆ పార్టీకి రాజీనామా చేసి, కొద్దికాలం రాజకీయంగా మౌనం పాటించారు. అనంతరం జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన కండువా కప్పుకున్నారు. 2026లో జనసేన ఇతర పార్టీల నాయకులు, సామాజిక వర్గాల ప్రముఖులను పార్టీలోకి ఆహ్వానించే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇదిలా ఉండగా, అమలాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీకి ప్రస్తుతం ఇన్‌చార్జి ఎవరనే అంశంపై స్పష్టత కోసం స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ఈ నేపథ్యంలో శుభషిని జనసేనలో చేరడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆమెకు నియోజకవర్గ పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందా? లేక పార్టీ అధిష్ఠానం మరో నేతను ఎంపిక చేస్తుందా? అన్నది ప్రస్తుతం అమలాపురం రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.. అయితే ఇన్‌చార్జిగా శుభషినిని నియమించే అంశంపై జనసేన నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాంగ్రెస్‌లో కీలక బాధ్యతలు నిర్వహించిన శుభషిని ఇప్పుడు జనసేనలోకి రావడంతో అమలాపురం రాజకీయాల్లో ఆమె తదుపరి అడుగు ఎలా ఉండబోతుందన్న దానిపై రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి....

## పిఎ నాగబాబు కుటుంబసభ్యులును పరామర్శించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం సెప్టెంబర్ 26 తెలుగు రాష్ట్రం న్యూస్-:**

అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు , వారి పి.ఎ నాగబాబు తండ్రి వేంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## "చలో విజయవాడ" వెళ్లేందుకు, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులకు అనుమతి లేదు.

### జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ..



**అమలాపురం సెప్టెంబర్ 26 తెలుగు రాష్ట్రం న్యూస్**

స్వర్ణ గ్రామం--స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో 27.09.2026న "చలో విజయవాడ" కార్యక్రమం నిర్వహించి, విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించేందుకు కొంతమంది ఉద్యోగులు సమీకరణకు ప్రయత్నిస్తున్నట్లు పోలీసు శాఖ దృష్టికి వచ్చింది. రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయడం, పెండింగ్‌లో ఉన్న 9 నెలల బకాయిలను విడుదల చేయడం, స్పష్టమైన పదోన్నతి మార్గాన్ని ఏర్పాటు చేయడం, జీవో నెంబర్.11ను రద్దు చేయడం తదితర సర్వీస్ సంబంధిత డిమాండ్లపై ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సమాచారం.ఈ కార్యక్రమానికి ఎటువంటి అనుమతులు లేవని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం కురుస్తున్న అకాల వర్షాలు, వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని, ఈ మేరకు ఉద్యోగులకు ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారుల ఆదేశాలను ఉల్లంఘించి అనుమతి లేని కార్యక్రమానికి వెళ్లే ఉద్యోగులపై నిబంధనల మేరకు శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. కావున స్వర్ణ గ్రామ మరియు స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ, అనుమతి లేని "చలో విజయవాడ" కార్యక్రమానికి వెళ్లకుండా సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## శేషాద్రి రావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ



**అమలాపురం సెప్టెంబర్ 26 తెలుగు రాష్ట్రం న్యూస్**

ఉప్పలగుప్తం మండలం కూనవరం గ్రామంలో జరిగిన వంటెద్దు వెంకన్నాయుడు చిన్నాన్న సుందరనీడి శేషాద్రిరావు ఇటీవల మరణించగా, వారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ ఈ కార్యక్రమంలో నక్క చంద్రశేఖర్ , ఆకుల చిన్ని , కట్రు కృష్ణ ఆకుల బాలాజీ , ఆకుల శేఖర్ , సుందరినిడి చంద్రశేఖర్ , సాధనాల రాజు, విప్పర్తి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## వెంకన్న సన్నిధిలో ప్రముఖులు



**ఆత్రేయపురం, సెప్టెంబర్ 26 తెలుగు రాష్ట్రం న్యూస్**

కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారిని శనివారం తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు మరియు అర్చకులు వేదాశీర్వచనం అందజేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందించారు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బందారు శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు గారు స్వామివారి ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యులు చింతపల్లి సత్యనారాయణ, తమ్మన సాయి ప్రసాద్, శిష్ట కుటుంబరావు, చలుమూరి రాంబాబు, వాడపల్లి సుందర శేషావతారం, ఏపుగంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం శ్రమిస్తా ఎమ్మెల్యే ఆనందరావు







**అమలాపురం సెప్టెంబర్ 26 తెలుగు రాష్ట్రం న్యూస్**

అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద శనివారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'ప్రజాదర్బార్' కార్యక్రమాన్ని అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి విచ్చేసిన ప్రజల నుంచి ఎమ్మెల్యే నేరుగా 19 అర్జీలను (వినతి పత్రాలను) స్వీకరించారు. వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ... "సాధారణంగా ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రజాదర్బార్‌ను ఈ వారం విజయవాడ పర్యటన వల్ల శనివారం నిర్వహించడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధి, నిధుల సమీకరణ కోసం విజయవాడ వెళ్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు నిధులను మంజూరు చేయించుకుని వచ్చానని అందువల్లే శనివారం నాడు ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు

### ప్రజలకు సేవ చేసిన వాలంటీర్లను పక్కనపెట్టి..

## ప్రచారం కోసం ఇన్‌ఫ్లుయెన్సర్లా?

### మాజీ ఎంపీ చింతా అనురాధ

**అమలాపురం సెప్టెంబర్ 26 తెలుగు రాష్ట్రం న్యూస్**

ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేయాలనే గొప్ప లక్ష్యంతో నాడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థను పక్కనపెట్టి.. ఇప్పుడు ప్రభుత్వ పథకాలను ప్రచారం చేసేందుకు సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను ఎంప్యానెల్ చేయడం కూటమి ప్రభుత్వ ప్రచార ఆర్భాటానికి నిదర్శనమని అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ విమర్శించారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేసి ప్రజలకు సంక్షేమ ఫలాలను ఇంటి వద్దకే చేర్చిన వాలంటీర్ వ్యవస్థను కనుమరుగు చేసిన చంద్రబాబు--పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం... ఇప్పుడు ప్రభుత్వ ప్రచారం కోసం ఇన్‌ఫ్లుయెన్సర్లను మాత్రం వెతుకుతోందని అన్నారు. ఎన్నికల సమయంలో యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగులకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇస్తామని, వాలంటీర్ల గౌరవ వేతనాన్ని రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఆ హామీల పరిస్థితి ఏమిటని..



నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ముందుకు రారు.. వాలంటీర్ వ్యవస్థను కొనసాగించడానికి ముందుకు రారు.. ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి నిధులు లేవని చెబుతారు.. కానీ ప్రభుత్వ ప్రచారం కోసం ఇన్‌ఫ్లుయెన్సర్లకు చెల్లింపులు చేయడానికి మాత్రం ఎక్కడి నుంచి నిధులు వస్తున్నాయని చింతా అనురాధ తీవ్రంగా ప్రశ్నించారు. ఇది ప్రజా పాలనా? లేక ప్రచార పాలనా? ప్రజలకు ఉపయోగపడే వాలంటీర్ వ్యవస్థను పక్కనపెట్టి.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా.. ప్రజాధనంతో ప్రభుత్వ ప్రచారానికి కొత్త వ్యవస్థను తీసుకురావడం ఏమిటని ఆమె నిలదీశారు. ప్రజలకు కావాల్సింది సోషల్ మీడియాలో కనిపించే ప్రచారం కాదని... వారి కళ్లముందు కనిపించే అభివృద్ధి, సంక్షేమం కావాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అనవసరపు ఆర్భాట ప్రచారంపై దృష్టి పెట్టడం మానేసి.. ముందుగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర అభివృద్ధి మరియు సంక్షేమంపై దృష్టి పెట్టాలని చింతా అనురాధ హితవు పలికారు.

## ఘనంగా 5 కె రన్








**ముమ్మిడివరం సెప్టెంబర్ 26 (తెలుగు రాష్ట్రం విలేఖరి)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, తాడేపల్లి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజీ ఫర్ హెచ్ఐవీ/ఎయిడ్స్ (దిశ), జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంయుక్త ఆధ్వర్యంలో 5 కె రెడ్ రన్ నిర్వహించారు. ఈ మారథాన్ సెప్టెంబర్ 26వ తేదీ ఉదయం 6 గంటలకు భట్నవిల్లి హైవే వద్ద ప్రారంభమై 5 కిలోమీటర్ల మేర కొనసాగింది తెలిపారు. డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న 17 నుంచి 25 సంవత్సరాల వయస్సు గల విద్యార్థినీ విద్యార్థులు, 140 మంది యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 5కే రెడ్ రన్‌లో మహిళలు, పురుషులకు వేర్వేరుగా పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు అందజేసినట్లు డా. శ్రీనివాస్, ఇంచార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు జిల్లాలు లెప్రసీ, ఎయిడ్స్ ఉ టీబీ అధికారి తెలిపారు. జిల్లా స్థాయిలో పురుషులలో ప్రథమ బహుమతి రూ.10,000/-, సి.హెచ్. వెంకట ప్రతాప్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, రావులపాలెం, ద్వితీయ బహుమతిగ రూ.7,000 ఎం.జయసాగర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల, రావులపాలెం గెలుపొందారు, స్త్రీలలో ప్రథమ బహుమతి రూ.10,000/- టి సురేఖ ఎస్.కే.వి.టి. కళాశాల, ద్వితీయ బహుమతి, రూ.7,000/-, పి శిరీష వి.కె.వి.డిగ్రీ కళాశాల, కొత్తపేట విజేతలకు బహుమతి అందజేశారు. జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి '5కే రెడ్ రన్' పోటీలకు పంపిస్తామని తెలియజేశారు. మరియు జిల్లా స్టాయిలో జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు జూనియర్ కళాశాలలో చదువుతున్న 8వ, 9వ మరియు 11వ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెచ్.ఐ.వి./ఎయిడ్స్ మరియు లైంగిక సంక్రమిత వ్యాధులపై క్విజ్ పోటీలు మిరియం డిగ్రీ కళాశాల నందు నిర్వహించారు ఈ పోటిలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి సిహెచ్.కావ్యఅమృత ఌ బి.ఫల్గుని, విద్యానిధి ఐ.ఐ.టి. టెక్నాలజీ స్కూల్, అమలాపురం, ద్వితీయ బహుమతి కె.శ్రీ మంజుష్ ఌ పి.లాస్యశ్రీ, జవహర్ లాల్ నెహు మునిసిపాల్ హై స్కూల్, కొంకపల్లి, త్రితియ బహుమతి యు. నవ్యశ్రి ఌ ఎన్.అనిత, గవర్నమెంట్ జూనియర్ కళాశాల, ఆలమూర్ కన్సోలేషన్ బహుమతి డి.సాయి ఌ సిహెచ్.లక్ష్మి స్వరూపం, ఎం.జి.ఆర్. కళాశాల, ముమ్మిడివరం గెలుపొందిన వారికి అందజేసినారు. . జిల్లా స్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచిన వారిని విజయవాడలో నిర్వహించే రాష్ట్రస్థాయి '5కే రెడ్ రన్' పోటీలకు పంపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాజియా హాసేన్, నాకో సాంకేతిక నిపుణుడు, వివిధ స్కూల్స్ నుంచి వచ్చిన పి.ఈ.టి. లు ఎ. బుజ్జి బాబు, క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ దిశ, జి.రామానాయుడు జూఉ, నల్లి శ్రీనివాస్ సహాయోగి నాకో, ఎం.వి. రత్నారాజు మానిటరింగ్ ఌ ఎవల్యూషన్ ఆఫీసర్ దిశ, జి. శ్రీను, ప్రాజెక్ట్ మేనేజర్, జీఖఔ ౧×-చీ+ఉ, జి.సుమీత మరియు ×జుజ, ఎ ఆర్ టి, డి ఎస్ ఆర్ సి, కేర్ అండ్ సపోర్ట్, బ్లడ్ బ్యాంక్,లింక్ వర్కర్ స్కీమ్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే సుబ్బరాజు సమక్షంలో

## టీడీపీలో చేరిన 50 మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు

**ఐ.పోలవరం, సెప్టెంబర్ 26 తెలుగు రాష్ట్రం న్యూస్**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం మురమళ్ళ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం కాట్రేనికోన మండలం బ్రహ్మసమేద్యం బలుసుతిప్ప గ్రామానికి చెందిన సుమారు 50 మంది వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ముమ్మిడివరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు సమక్షంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకున్నారు. సంగాని వెంకటేశులు ఆధ్వర్యంలో కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకత్వంపై నమ్మకంతో, ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు నాయకత్వంలో పనిచేసేందుకు టీడీపీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి, జనరల్ సెక్రటరీ పల్లం రాజు, తెలుగు యువత నాయకులు దాట్ల పృథ్వీరాజ్, తాడి నరసింహారావు, ఇతర నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



పోలవరం, పాడేరు, రాయలసీమ ఉభయ గోదావరి జిల్లాలు
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# పోలేరమ్మకు భాద్రపద పౌర్ణమి ప్రత్యేక పూజలు

## మహిళల సామూహిక లలితా సహస్రనామ పారాయణం



కడియం, సెప్టెంబర్ 26: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి )

భాద్రపద పౌర్ణమి సందర్భంగా దుళ్ల గ్రామ దేవత పోలేరమ్మ గుడి వద్ద శనివారం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పౌర్ణమిని పురస్కరించుకుని మహిళల ఆధ్వర్యంలో సామూహిక లలితా సహస్రనామ పారాయణం, ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ చేపట్టారు. సాయంత్రం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక దీపాలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి పౌర్ణమి దీపాలను వెలిగించి అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. పోలేరమ్మ గుడి వద్ద మహిళల ఆధ్వర్యంలో ప్రతివారం ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ప్రతి శుక్రవారం లలితా సహస్రనామ పారాయణం, భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 'సర్వేజనా సుఖినో భవంతు' అనే ఆకాంక్షతో ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని, దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి వారం మహిళా భక్తుల సంఖ్య పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి సూర్యకుమారి, పట్టా కనకదుర్గ, గద్దె సుజాత, కంటిపూడి విమల, తోకల అచ్యుతవేణి, కంటిపూడి అనంతలక్ష్మి, యన్నమాని వనిత, తోట సత్య, దూడల పుణ్యవతి, కంటిపూడి సుధా, ఇనుమర్తి రాజేశ్వరి, దూడల సరోజిని, కంటిపూడి పద్మ, దూడల మణి, జగత సురేఖ, కామిరెడ్డి ఉమామహేశ్వరి, గాడి సుబ్బలక్ష్మి, దాసరి మణి, యన్నమాని సుధా, తోకల రమణ, జంగం అమ్మాజీ, తోకల నాగమణి, కంటిపూడి పాపమ్మ, ఎక్కల శ్రీదేవి, జగత నాగదేవి, కంటిపూడి రమణావతి, దుర్గ, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.



# మద్యం షాపుల పునరుద్ధరణ వరకు అవకాశం....

## ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి రమేష్..



తెలుగు రాష్ట్రం ప్రతినిధి
కడప సెప్టెంబర్ 26.

రాష్ట్ర ప్రభుత్వం మద్యం షాపుల రెన్యువల్ కు అవకాశం కల్పించిందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఎక్సైజ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 160 షాపులకుగాను 114 షాపులకు రెన్యువల్ చేసుకున్నారని తెలిపారు. మిగిలిన షాపులకు లాటరీ విధానంలో షాపుల రెన్యువల్ కోసం ప్రభుత్వం గెజిట్ విడుదల చేసిందని చెప్పారు. వీటిలో 60 షాపులు ఉండగా 57 షాపులు జనరల్ కేటగిరీలో, మూడు షాపులు గీత కులాల వారికి కేటాయించారని పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఆన్లైన్, ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు రుసుము రూ.3లక్షలు చెల్లించాలని, ఈ మొత్తం రిఫండ్ కాదని చెప్పారు. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా చేసుకోవచ్చని పేర్కొన్నారు. అక్టోబర్ 1 లోపు దరఖాస్తులను పూర్తిచేయాలని తెలిపారు. వచ్చిన దరఖాస్తులను మూడవ తేదీ పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని చెప్పారు. వీరికి అక్టోబరు 5న కలెక్టర్ సమక్షంలో లాటరీ తీస్తారని పేర్కొన్నారు. రిజర్వేషన్ ఉన్నచోట ఆ కులాల వారే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయాలలో సంప్రదించవచ్చని చెప్పారు. సమావేశంలో జిల్లా సహాయ అధికారి సోమయ్య పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లలో సేవ సంకల్ప అభియాన్ ఉత్సవం

రౌతులపూడి సెప్టెంబర్ 26:( తెలుగు రాష్ట్రం విలేఖరి)

భారత ప్రధాని నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజాసేవ సందర్భంగా సెప్టెంబరు 26 శనివారం నుండి రౌతులపూడి మండల వ్యాప్తంగా ఉన్న అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఐసిడిఎస్ శంఖవరం ప్రాజెక్టు పరిధిలోని రౌతులపూడి మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 7 వరకు అంగన్వాడి ఉత్సవం నిర్వహిస్తున్నారు.స్థానిక పిల్లలు, తల్లులలో చురుకైన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించుట ప్రీ స్కూలు, ప్రభుత్వ పోషణ, ఆరోగ్యం, మహిళా సంబంధిత పథకాలను గురించి తల్లులకు తెలియజేస్తారు.పిల్లల కోసం చిన్న చిన్న వినోద కార్యక్రమాలు నిర్వహస్తారు. ఈ సందర్భంగా రౌతులపూడి 4, శృంగవరం 2 అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించి వారికి మిఠాయిలు పంపిణీ చేసారు.పిల్లలు ఆరోగ్యం పోషకాహారం పరిశుభ్రత అంగన్వాడి ద్వారా అందుతున్న సేవలపై అవగాహన కల్పించారు.అలాగే అంగన్వాడీ కేంద్రానికి వచ్చిన గర్భిణీ స్త్రీలతో ప్రత్యేకంగా మాట్లాడి గర్భధారణ సమయంలో తీసుకోవలసిన పౌష్టికాహారం, వ్యక్తిగత పరిశుభ్రత,క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, వైద్యులు సూచనలు పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి కార్యకర్త అంగన్వాడి సెంటర్లకు వచ్చుచున్న లబ్ధిదారుల్లో గర్భవతిని,బాలింతను, ప్రీస్కూల్ చిన్నారి తల్లిని సన్మానించారు. ఆరోగ్యకరమైన తల్లి- ఆరోగ్యకరమైన శిశువు- ఆరోగ్యకరమైన సమాజం అనే లక్ష్యంతో అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ పి వెంకటలక్ష్మి,సూపర్వైజర్ వి నాగమణి అంగన్వాడి కార్యకర్తలు గనిలక్ష్మి, అచ్యుత అంగన్వాడి సహాయకులు, గర్భవతులు బాలింతలు ప్రీస్కూల్ చిన్నారులు తల్లులు పాల్గొన్నారు.





# ఘనంగా జాతీయ పోషణ మహోత్సవాలు





కూనవరం సెప్టెంబర్ 26 ( తెలుగు రాష్ట్రం విలేఖరి)

కూనవరం: పోలవరం జిల్లా కూనవరం మండలంలోని పెద్దార్కూరు పంచాయతీ రేపాక గ్రామంలో జాతీయ 9వ పోషణ మహోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. కూటూరు సెక్టార్ పరిధిలో సీడీపీఓ మల్లిక గారు, సూపర్వైజర్ వనజాక్షి, మహిళా పోలీసుల ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, పోషకాహార భద్రతపై అవగాహన కల్పించారు. ప్రతిరోజూ గర్భిణులు, బాలింతలు పాలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు తదితర పోషకాహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే పోషణ మహోత్సవాల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, వీఓఏ ధర్మల కన్నారావు, గ్రామ పెద్దలు మడకం బుజ్జి, గ్రామస్తులు మడకం రత్తయ్య, ఆ సురత్తయ్య, మడకం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలీవుడ్ నటుడు దేవానంద్ కి ఘన నివాళి

## పివిఎస్ కృష్ణారావుకి దేవానంద్ అవార్డుతో సత్కారం




రాజమహేంద్రవరం, సెప్టెంబరు 26: (తెలుగు రాష్ట్రం ప్రతినిధి )

బాలీవుడ్ అందాల నటుడు దేవానంద్ దాదాపు ఏడు దశాబ్దాల పాటు తన నటనతో ప్రేక్షకులను అలరించారని పలువురు పేర్కొన్నారు. హరే రామ హరే కృష్ణ సినిమాలో డ్రగ్స్ వలన ఎలాంటి నష్టమో ఆరోజుల్లోనే దేవానంద్ చూపించారని పేర్కొన్నారు. దేవానంద్ 103వ జయంతి సందర్భంగా స్థానిక గోకవరం బస్టాండ్ సమీపంలోని జిత్ మోహన్ కళావేదిక దగ్గర శనివారం సాయంత్రం కార్యక్రమం జరిగింది. నటగాయకుడు శ్రీపాద జిత్ మోహన్ మిత్ర అధ్యక్షత వహించారు. ముద్రగడ ఏసుబాబు జ్యోతి ప్రకాశనం చేశారు. దేవానంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిత్ మాట్లాడుతూ సరగమ్ సినిమాలో నటించినపుడు ముంబయ్ వెళ్లి దేవానంద్ ని కలిసే అవకాశం కలిగిందని గుర్తు చేసుకున్నారు. దేవానంద్ నటించిన సినిమాలో పాట పాడినందుకు గోల్డ్ మెడల్ వచ్చిందన్నారు. తనకు టోపీ సంస్కృతి దేవానంద్ వల్ల వచ్చిందన్నారు. ఈ సందర్భంగా పి.వి.ఎస్. కృష్ణారావును దేవానంద్ అవార్డుతో ఘనంగా సత్కరించారు. కృష్ణారావు దంపతులను పలువురు పూలమాలలతో ముంచెత్తారు. కృష్ణారావు వ్యక్తిత్వాన్ని పలువురు కొనియాడారు. వి.జగపతి రావు, సుక్కిరెడ్డి శ్రీనివాసరావు, బి. సీతారామారావు, డి. ఎస్. శ్రీనివాసరావు, టిఎస్ ఎస్ ప్రకాశరావు, బి.యస్.ఎన్.ఎల్. సాయిబాబా, వంక బాలకృష్ణ అతిథిలుగా పాల్గొన్నారు. నూజిళ్ళ సూరిబాబు, ఏరుకొండ శ్రీనివాస్, డా. గిరజాల సోమరాజు నాయుడు. సూర్య కుమారి, ఎం. కృష్ణ, గుంటూరు శ్రీనివాసరావు, సిహెచ్ విశ్వనాథ్, సా్మ్రాట్, సి.వి. రామారావు, పి.వి.మురళీ కృష్ణ, పిచ్చుక రాంబాబు, కృష్ణ శర్మ , దొండపాటి సుబ్రహ్మణ్యం, పిచ్చుక మహేష్, జోగారావు, హరి,సూర్య సిద్ధాంతి, తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ జయంతి



కడప సెప్టెంబర్ 26 తెలుగు రాష్ట్రం ప్రతినిధి

చాకలి ఐలమ్మ 131వ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కడప శనివారం ఉదయం 10.30.గంటలకు సస్థానిక ప్రకాశం నగర్లో వుండే ప్రజాకూటమి కార్యాలయం లో జరిగింది. మొదట వీరానారి చాకలి ఐలమ్మ గారి చిత్ర పటానికి పూలమావేసి నివాళులర్పించారు ప్రజా కూటమి నాయకులు అవ్వారు మల్లికార్జున 131 వ వీరనారి చాకలి ఐలమ్మ గారి కడపలో ఘనంగా జయంతి నిర్వహించారు అవ్వారు మల్లికార్జున మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ వరంగల్ జిల్లా చిట్యాల.ఐలమ్మ 26. 9. 18 95 తెలంగాణ వరంగల్ చిట్యాల లో జన్మించారు ఐలమ్మ భూమికోసం పేదల విముక్తి కోసం పోరాడిన వీరనారి వరంగల్ జిల్లాలోని మారుమూల పల్లెలో రజక కుటుంబంలో జన్మించి సాకలి ఐలమ్మ మహిళలంటే చిన్న చూపు చూసేవారికి మహిళా శక్తిగా నిలిచింది భూమి కోసం బుక్తి కోసం పేదల విముక్తి కోసం కమ్యూనిస్టులు చెప్పే సిద్ధాంతం ఒక కులవృత్తి చేసుకునే మహిళల ద్వారా ఉద్యమించి ఆమె ఇంటిలోనే కార్యాలయము చేసుకొని మహిళ ద్వారా ఉద్యమించింది మహిళలంటే చిన్న చూపు చూసే వారందరికీ తెలంగాణ ఆయుధ రైతాంగ పోరాట యోధురాలని బడా భూపాములను తరిమికొడుతూ వ్యతిరేకిస్తూ భూ పోరాటాలు ఎన్నో చేశారని వారు సాకలి ఐలమ్మ బీదల పట్ల నిలబడి పేద రైతుల తరపున మహిళా శక్తిగా నిలబడిదని అవ్వారు మల్లికార్జున ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమం నికి ముఖ్య అతిథిగా జాతీయ ప్రజాకూటమి నాయకులు అవారు మల్లికార్జున జేసీపీ. గారు పాల్గొని కార్యక్రమంలో పాల్గొన్నవారు. వైఎం ప్రతాప్ రెడ్డి జనతా జనతాదళ్ సెక్యులర్ పార్టీ. కూటమి నాయకులు జై. వి రమణ. పి. వి. రమణ. నాయకులు యారికల మల్లయ్య.గున్న జయరాములు.వి. రమణ. వీరప్ప.డిఎం ఓబులేష్ యాదవ్ ప్రవీణ్.గంగులు. మల్లికార్జున.శంకర్ నారాయణ నర్సింలు ప్రసాద్.నారాయణరెడ్డి అంజి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# దౌర్జన్యకారుల నుండి బారి నుండి బెయేర్షబాచర్చిని కాపాడండి.

తెలుగు రాష్ట్ర ప్రతినిధి కడప సెప్టెంబర్ 26



నగరంలోని సాయిబాబా హాలు దగ్గర ఉన్న బెయేర్షబా చర్చిని దొంగల బారి నుండి కాపాడాలని బెయేర్షబా సొసైటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం బైయేర్షబ సొసైటీ సభ్యులు గురువారం ప్రార్థన చేసుకొనుటకు చర్చికి వెళ్లగా ట్రస్ట్ సభ్యులు అని చెప్పి వారిని వెళ్లగొట్టడానికి ప్రయత్నించడం జరిగింది. కొంతమంది పై దాడి చేయడం కూడా జరిగిందని తెలిపారు. పోలీసు వారు వచ్చి ఇరు వర్గాలను పోలీస్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా బైయేర్షబ సొసైటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ 1948 బైయేర్షబ సంఘం స్థాపించబడిందని తెలిపారు. 1964లో భక్త సింగ్ గారు ఈ స్థలానికి కొన్నారు. 1971లో భక్త సింగ్ సొసైటీ పేరుతో రిజిస్ట్రేషన్ చేపించారు అన్నారు. 2001లో భక్త సింగ్ మరణించడం జరిగింది. కొంతమంది కాసుల కోసం కక్కుర్తి పడి ఒక వర్గం గా ఏర్పడి సొంత ట్రస్ట్ పేరుతో ఈ స్థలాన్ని ఆక్రమించాలని చూస్తున్నారు. కోర్టులో కూడా ఇది నకిలీ ట్రస్ట్ అని తేలింది. కొంతమంది రౌడీ మూకలను వెంటవేసుకొని రాజకీయ పలుకుబడి ఉపయోగిస్తూ కడప నగరంలోని ఎంత భక్తిశ్రద్ధలతోనూ, విశ్వాసంతోను, క్రీస్తు మార్గం అనుసరిస్తున్న భక్తులపై దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. మా దగ్గర సొసైటీ కి సంబంధించిన అన్ని ఆధారాలు ఉన్నాయి. జిల్లా అధికారులు, ప్రభుత్వము జోక్యం చేసుకొని మాకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్, రవి కాంత్ , టైటాస్ ,సాల్మన్, ఓబుల్ రెడ్డి, చిన్న ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 27న అంతర్జాతీయ బాల్య వివాహాల నిర్మూలన దినోత్సవం

తెలుగు రాష్ట్రం ప్రతినిధి కడప సెప్టెంబర్ 26 :-




బాల్య వివాహాల నిర్మూలన కోసం క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న రూరల్ అండ్ ఎన్విరాన్మెంట్ డెవలప్మెంట్ సొసైటీ (రెడ్స్), నవంబర్ 27ను బాల్య, బలవంతపు వివాహాల నిర్మూలనకు అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటిస్తూ ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తుందని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జె.ఆర్.సి) భాగస్వామ్య సంస్థగా రెడ్స్ డైరెక్టర్ సి. భానుజ పేర్కొన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సంస్థకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలనకు క్షేత్రస్థాయిలో మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. 2024 నుంచి రెడ్స్ ఆధ్వర్యంలో కడప జిల్లాలోని 50 గ్రామాలు, పాఠశాలలు, పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. 1,500 కుటుంబాలకు ఇంటింటి ప్రచారం, 73,074 మందితో బాల్య వివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞలు చేయించారు. బాల్య వివాహాల ముప్పు ఎదుర్కొంటున్న 5,801 కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేశారు. అలాగే 61 మంది బాలకార్మికులను గుర్తించి సంబంధిత శాఖల సహకారంతో రక్షించి, కొందరిని పాఠశాలలు, హాస్టళ్లు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాల్లో చేర్పించినట్లు తెలిపారు. ఈ ఏడాది 500 గ్రామాలను బాల్య వివాహ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. జె.ఆర్.సి వ్యవస్థాపకుడు భువన్ రిబు ప్రారంభించిన ప్రపంచవ్యాప్త ఉద్యమానికి 67 దేశాలు మద్దతు ఇవ్వగా, సియెర్రా లియోన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సెప్టెంబర్ 4న ఐక్యరాజ్యసమితి ఆమోదించింది. 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే ప్రపంచ లక్ష్యంలో ఇది కీలక అడుగుగా భావిస్తున్నారు. ఈ సమావేశంలో నాలుగు జిల్లాల కోఆర్డినేటర్ అనిత, జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# వార్డు వారీగా ఓటర్ల వర్గీకరణ ముసాయిదా జాబితాలు ప్రచురణ



**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేకరి):**
జగ్గయ్యపేట పురపాలక సంఘం పరిధిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన ఆదేశాల మేరకు వార్డు వారీగా ఓటర్ల జాబితాలలో షెడ్యూల్డ్ తెగలు, షెడ్యూల్డ్ కులాలు, మహిళలు మరియు వెనుకబడిన తరగతులకు చెందిన ఓటర్లను గుర్తించి, తగిన విధంగా మార్కింగ్ చేయడం జరిగింది. ఈ మేరకు ఫారం-1 నోటీసుతో పాటు వార్డు వారీగా గుర్తించి మార్క్ చేసిన ముసాయిదా ఓటర్ల జాబితాలను శనివారం జగ్గయ్యపేట పురపాలక సంఘం కార్యాలయం, నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, జగ్గయ్యపేట తహసీల్దార్ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రచురించారు. సంబంధిత ఓటర్లు తమ పేర్లు, వివరాలు మరియు వర్గీకరణను పరిశీలించుకుని, ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే ఫారం-2, ఫారం-3 ద్వారా 28 సెప్టెంబర్ లోపు సమర్పించవచ్చని సహాయ ఎన్నికల అధికారి, జగ్గయ్యపేట పురపాలక సంఘం కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# పోలింగ్ బూత్ మార్చాలని మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన గడ్డం రాంబాబు యాదవ్

**జగ్గయ్యపేట సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేకరి)**



రాబోయే మున్సిపల్ ఎన్నికలలో ఎనిమిదో వార్డుకు సంబంధించిన పోలింగ్ బూత్ మార్చాలని వార్డుకు చెందిన గడ్డం రాంబాబు యాదవ్ మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని గతంలోని ఏడవ వార్డు ప్రస్తుత డీలిమిటేషన్ లో భాగంగా ఎనిమిదో వార్డుగా మార్పు చెందిందని, ఎనిమిదో వార్డుకు చెందిన పోలింగ్ కేంద్రాన్ని తొర్రగుంటపాలెం ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు అభ్యంతరాలు ఉన్నవారు శనివారం సాయంత్రం కల్లా అభ్యంతరాలు తెలియజేయాలని నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని. ఈ విషయాన్ని పురస్కరించుకొని తొర్రగుంటపాలెం ప్రభుత్వ పాఠశాలలో 8,9,10 వార్డు లకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని. అందువల్ల అక్కడ 3000 మంది వరకు ఓటర్లు వచ్చే అవకాశం ఉన్నందుని. ఓటర్లు తికమక పడే అవకాశం ఉందని. ఎనిమిదో వార్డు ప్రజలకు తొర్రగుంటపాలెం ప్రభుత్వ పాఠశాల దూరంగా ఉండటమే కాకుండా మహిళలు వృద్ధులకు అసౌకర్యంగా ఉంటుందని. ఎన్నికల అధికారులు ఎనిమిదో వార్డు ఓటర్లకు అందుబాటులో ఉన్న మున్సిపల్ పార్కు 40 సెంట్లు స్థలం లో ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని. గతంలో ఆ ప్రాంతంలో ఉన్న బూస్టర్ రూమ్ లో ఎన్నికలు జరిగాయని మున్సిపల్ కమిషనర్ కు తెలియజేశానని అన్నారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ అభ్యంతరాలపై పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలియజేశారు.

# రైతుల వ్యవసాయ విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

## చిల్లకల్లు సెక్షన్‌లో 22 మంది రైతులకు 8 డీటీఆర్‌లు అందజేత

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 26 (తెలుగురాష్ట్రం విలేకరి):**



నియోజకవర్గంలోని చిల్లకల్లు విద్యుత్ సెక్షన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి 22 మంది రైతులకు 8 డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (డీటీఆర్‌లు) అందజేశారు. చిల్లకల్లు సెక్షన్ పరిధిలో మొత్తం 128 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉండగా, 8 డీటీఆర్‌ల కేటాయింపుతో 22 మంది రైతులకు విద్యుత్ కనెక్షన్లు అందించే అవకాశం ఏర్పడింది. దీంతో ఇంకా 106 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు పెండింగ్‌లో ఉండనున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మిగిలిన 106 కనెక్షన్లను పూర్తి చేసేందుకు మరో 12 డీటీఆర్‌లు అవసరమున్నాయని, వాటి కేటాయింపునకు ఉన్నతాధికారులు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. అదనపు డీటీఆర్‌లు అందుబాటులోకి వచ్చిన వెంటనే దశలవారీగా పెండింగ్ కనెక్షన్లను పూర్తి చేసి రైతులకు విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జే. శ్రీనివాసరావు, చిల్లకల్లు ఏఈ రమేష్ బాబు, పేరం సైదేశ్వర రావు, కర్ల జోజి, వేదులపురి సైదా, ఆదిమల్ల రమేష్, చిలుకూరి కార్తీక్, జ్వాల నాయక్, రైతులు, రైతు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పాయకరావుపేట మండల స్పెషల్ ఆఫీసరుగా శ్రీరాములు

**పాయకరావుపేట, సెప్టెంబరు 26తెలుగు రాష్ట్రంప్రతినిధి,, :**



మండల స్పెషల్ ఆఫీసరుగా కె శ్రీరాములు నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శ్రీరాములు ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అనకాపల్లి జిల్లా కేంద్రంలోని సమగ్ర శిక్షా అభియాన్ అడిషనల్ ప్రోజెక్ట్ కో ఆర్డినేటరుగా పని చేస్తోన్న శ్రీరాములను పాయకరావుపేట మండల పరిషత్ కార్యాలయ స్పెషల్ ఆఫీసరుగా అధికారులు నియమించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ శ్రీరాములు మాట్లాడుతూ... మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లోనూ "స్వచ్ఛత హీ సేవా -2026" కార్యక్రమంలో భాగంగా పూర్తి స్థాయిలో శానిటేషన్ పనులు చేపడుతున్నామన్నారు. ప్రతీ నెలా మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్" కార్యక్రమం నిర్వహిస్తూ గ్రామాల్లోని రోడ్లు ప్రక్కన ఉన్న చెత్త కుప్పలు తొలగించడం, డ్రెయిన్లలో పేరుకుపోయిన మురుగు తొలగించడం వంటి పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి నిషేధించాలని కోరుతూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాలకు అందరూ సహకరించాలని శ్రీరాములు కోరారు.

# కృత్రిమ మేధస్సు, ఆవిష్కరణలపై అవగాహన

**మచిలీపట్నం, సెప్టెంబర్ 26(తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**



స్థానిక వై జె ఆర్ డి ఎం ఎస్ ఇంజినీరింగ్ కళాశాల లో ఎస్ ఆర్ ఎం యూనివర్సిటీకి చెందిన హ్యాచ్‌ల్యాబ్ రీసెర్చ్ సెంటర్ సి ఈ ఓ డా. క్రోవి రాజశేఖర్ ప్రత్యేక అతిథిగా విచ్చేసి, అధ్యాపకులు మరియు విద్యార్థులను ఉద్దేశించి కృత్రిమ మేధస్సు, ఆవిష్కరణలు, పరిశోధన మరియు పారిశ్రామిక రంగంలో వస్తున్న నూతన మార్పుల గురించి వివరించారు. అధ్యాపకులతో జరిగిన సమావేశంలో డా. రాజశేఖర్ గారు వివిధ రంగాల్లో కొత్త ఆలోచనలు మరియు పరిశోధనలను ప్రోత్సహించడానికి ఇంక్యుబేషన్ సెంటర్ల ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధకులు, అధ్యాపకులు మరియు కొత్తగా వ్యాపారాలను ప్రారంభించాలనుకునే వారికి ఇంక్యుబేషన్ సెంటర్లు ఎలా సహాయపడతాయో వివరించారు. కొత్త ఆలోచనలను ఉపయోగకరమైన ఉత్పత్తులు, సేవలు మరియు వ్యాపారాలుగా మార్చే విధానాన్ని వివరించారు. అలాగే పేటెంట్లు, మేధో సంపత్తి హక్కుల రక్షణ, పేటెంట్లను చెల్లుబాటులో ఉంచే విధానాలు, అలాగే ఎమ్ ఎస్ ఎమ్ ఈ లు మరియు వివిధ వ్యాపార విధానాల ద్వారా ఆవిష్కరణలను వాణిజ్యపరంగా అభివృద్ధి చేసే అవకాశాల గురించి వివరించారు. ముఖ్యంగా పీహెచ్ డి పరిశోధకులు మరియు అధ్యాపకులకు ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీతో కలిసి పరిశోధనలు చేసే అవకాశాలు, సంయుక్త పరిశోధన మరియు విద్యా సహకారం గురించి తెలియజేశారు. విద్యార్థులతో జరిగిన సమావేశంలో డిజిటల్ ట్విన్, జాతీయ ఈ-గవర్నెన్స్, భాషిణి, ఇండియా ఏ ఐ వంటి ఆధునిక సాంకేతికతలు మరియు డిజిటల్ వేదికల గురించి వివరించారు. అలాగే కృత్రిమ మేధస్సు (ఏ ఐ), మెషిన్ లెర్నింగ్ (ఎం ఎల్), డీప్ లెర్నింగ్ మరియు ఇమేజ్ డీనాయిజింగ్ వంటి అంశాలను సులభంగా వివరించారు. అదేవిధంగా సహజ భాషా ప్రక్రియ (ఎన్ ఎల్ పి)లో ఉపయోగించే వివిధ పద్ధతులు మరియు వాటి ప్రస్తుత ఉపయోగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులకు పరిశోధన, ఆవిష్కరణలు, పేటెంట్లు, ఏ ఐ సాంకేతికతలు మరియు విద్యా--పరిశ్రమల సహకారంపై విలువైన సమాచారం లభించింది. ఉపన్యాసం అనంతరం డా. క్రోవి రాజశేఖర్ ని కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. టి రవి కుమార్ , వైస్ ప్రిన్సిపాల్ డా. పి. నాగ జ్యోతి , సి ఎస్ ఈ విభాగాధిపతి డా. సయ్యద్ సాదత్ అలీ మరియు ఏ ఐ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్. సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లూరి రామ్‌కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన లింగం నాగేశ్వరరావు

**పెడన,సెప్టెంబర్ 26(తెలుగు రాష్ట్రం ప్రతినిధి)**



జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి విరివిగా తీసుకుని వెళ్తూ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తూ, ప్రజా సమస్యల పట్ల అవగాహన కలిగి వాటి పరిష్కారానికై అంకితభావంతో పని చేస్తూ, ప్రజల కోసం పరితపించే నాయకుడిగా పేరు తెచ్చుకున్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లూరి రామ్ కి పెడన నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత లింగం నాగేశ్వరరావు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ కి అత్యంత విశ్వసనీయమైన సహచరుడిగా పేరు గాంచి, ఆయన ఆలోచనలను యధావిధిగా అమలు చేసే సామర్థ్యం కలిగిన వ్యక్తిగా తాళ్లూరి రామ్ ముద్ర పడ్డారని, పార్టీకి రామ్ అందిస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవని వివరించారు. అచిరకాలంలోనే తాళ్లూరి రామ్ పార్టీలో ఒక బలమైన నాయకుడిపాత్ర పోషిస్తున్నారని, ప్రతినిత్యం అధినేత పవన్ కళ్యాణ్ తో సంభాషించి ఆయన ప్రజల కోసం పని చేస్తూ ప్రజలతోనే ఉంటున్నారని లింగం నాగేశ్వరరావు కొనియాడారు. ఇలాంటి గొప్ప నాయకత్వ లక్షణాలు, ఉన్నత విద్య,జ్ఞన సంపద మరియు ప్రజల్లోకి చొచ్చుకుని వెళ్ళే సుగుణాలు కలిగిన తాళ్లూరి రామ్ ని, పవన్ కళ్యాణ్ మరింత ప్రోత్సహించడం ఖాయమని, ఇప్పటికే ఈ విషయంలో పవన్ కళ్యాణ్ అన్ని రాజకీయ పార్టీల నేతలు కంటే భిన్నంగా నిలిచారని, పార్టీ కోసం కష్టపడిన వారిని అందలం ఎక్కించడం ఆయన గొప్పదనం అని లింగం నాగేశ్వరరావు పేర్కొని రానున్న రోజుల్లో తాళ్లూరి రామ్ ని పార్లమెంట్ సభ్యుడిగా చూడాలనేది తమ ఆకాంక్ష అని తెలిపారు. తాళ్లూరి రామ్ లాంటి విజ్ఞానవంతుడు దేశ రాజధాని పెద్దల సభలో ఉంటే రాష్ట్ర ప్రయోజనాల కొరకై అలుపెరుగని కృషి చేస్తారని, కేంద్రంలో ఉన్న పెద్దలతో మాట్లాడి రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించే బాధ్యత తీసుకుంటారని లింగం నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేస్తూ ఈ మేరకు అధినేత పవన్ కళ్యాణ్ కి తాము అందరం విన్నవిస్తామని వివరించారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్

## క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన వైద్య, ఆరోగ్య శాఖ కాంట్రాక్టు ఉద్యోగులు



**కాకినాడ సెప్టెంబర్ 26 (తెలుగు రాష్ట్రం ప్రతినిధి ):**
తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఏళ్ల తరబడి వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న తమను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో పనిచేస్తున్న ఉద్యోగులు వినూత్న రీతిలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 45 రోజులుగా విధులు నిర్వహిస్తూ శాంతి యుతంగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు , ?సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా ఏళ్ల తరబడి కాంట్రాక్ట్ ప్రాతిపదికనే కొనసాగించడం రాజ్యాంగ విరుద్ధమని ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమను క్రమబద్ధీకరించడం అంటే వ్యక్తిగతంగా తమను ఆదుకోవడమే కాకుండా, తమ కుటుంబాలు, పిల్లల భవిష్యత్తును కాపాడటమేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన గడువు 2వ తేదీతో ముగుస్తుందని, ఈ లోపు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే విధులు బహిష్కరించి (డ్యూటీల బాయ్‌కాట్) ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# టీడీపీ దళిత నాయకుడి నాగభూషణ్ సతీమణి మృతి

## శ్రద్ధాంజలి ఘటించిన టీడీపీ నాయకులు



**కుందుర్పి సెప్టెంబర్ 26 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**
మండల పరిధిలోని కెంచంపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు నాగభూషణ్, భార్య లక్ష్మిదేవి (34 ) తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు, స్థానిక టీడీపీ నాయకులు లక్ష్మిదేవి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు 5,000 రూపాయలు ఆర్థిక సహాయం స్థానిక నాయకుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా పార్టీకి ఆమె చేసిన సేవలను గుర్తుచేసుకొన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ అన్ని వేళల వారి కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామకమిటీ అధ్యక్షులు కె లింగయ్య, పార్టీ సీనియర్ నాయకులు సంజీవయ్య, బి ఎల్ ఏ రామాంజినేయులు, డీలర్ సురేష్, నాయకులు తిప్పేస్వామి, గురు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య అధికారులు నిర్లక్ష్యం కారణంగా ఎద్దు మృతి

**కుందుర్పి, సెప్టెంబర్ 26 తెలుగు రాష్ట్రం విలేఖరి.**
మండల పరిధిలోని జంబుగుంపల పంచాయతీ కెంచంపల్లి గ్రామంలో పశువైద్య అధికారులు అందుబాటులో ఉన్నప్పటికీ, వారి నిర్లక్ష్యం కారణంగా ఒక పాడి ఎద్దు ప్రాణాలు కోల్పోయింది. గత కొన్ని రోజులుగా తీవ్రమైన రోగంతో బాధపడుతున్న ఎద్దుకు, అధికారులు ఉండి కూడా సరైన సమయంలో పరీక్షించి వైద్యం అందించకపోవడంతో శనివారం నొప్పితో విలవిలలాడుతూ మృతి చెందింది. బాధిత రైతు కె నాగప్ప తెలిపిన వివరాల ప్రకారం ఎద్దు అనారోగ్యానికి గురైనప్పటి నుండి స్థానిక పశువైద్య అధికారులకు సమాచారం అందిస్తూనే ఉన్నామని అధికారులు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయికి వచ్చి మూగజీవాన్ని , సకాలంలో చికిత్స అందించడానికి తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారన్నారు. సకాలంలో స్పందించి ఉంటే తమ మూగజీవం బతికేదని, వారి బాధ్యతారాహిత్యం వల్లే తమ కళ్ళ ముందే ఎద్దు ప్రాణాలు విడిచిందని రైతు కుటుంబం కన్నీరుమున్నీరయింది. తన కుటుంబంలో ఒక సభ్యునిలా ఉంటూ, వ్యవసాయ పనుల్లో చేదోడు వాదోడుగా నిలిచిన ఎద్దు మరణాన్ని ఆ రైతు కుటుంబం తట్టుకోలేకపోతోంది. గుండె కోతతో, తీవ్ర కన్నీటి నడుమ ఆ మూగజీవానికి రైతు కుటుంబ సభ్యులే అంత్యక్రియలు నిర్వహించారు, ఉండి కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పశువైద్య అధికారులపై ఉన్నతాధికారులు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, వ్యవసాయానికి ఆసరాగా ఉన్న ఎద్దును కోల్పోయిన రైతు నాగప్ప తీవ్ర ఆవేదనకు గురై తమ పేద కుటుంబానికి ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కుటుంబం కోరడమైనది.





పోలవరం, పాడేరు, రాయలసీమ ఉభయ గోదావరి జిల్లాలు
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

### మురిగిన నీటిని జెసిపితో

# బయటికి మళ్లింపు



**మొగల్తూరు,తెలుగు రాష్ట్రం సెప్టెంబర్26(తెలుగు రాష్ట్రం):**

గత మూడు రోజులుగా కురిసిన అకాల వర్షాలతో మొగల్తూరు మండలం వారతిప్ప గ్రామంలో పలు సీసీ రహదారులు, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గ్రామంలోని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ అభివృద్ధి అధికారి ఆనంద కుమార్, మరియు జనసేన నాయకుడు బర్రె. నాగరాజు శనివారం ఉదయం జేసిపితో చర్యలు చేపట్టారు. జలమయమైన ప్రాంతాలను స్వయంగా పర్యవేక్షిస్తూ, నిలిచిన వర్షపు నీటిని జెసిపి ద్వారా బయటకు పంపించేలా చేశారు. వర్షపు నీటిని తొలగించారు. మరియు వారతిప్ప వంతిని దగ్గర రహదారికి ఆనుకొని ఉన్న చెత్తాచెదారం, జెసిపితో శుభ్రం చేయించారు.

## కొత్తోటలో శ్రీ బాల వెంకటేశ్వర స్వామి

### ఆలయములో భక్తులకు అన్న విత్తరణ కార్యక్రమం





**మొగల్తూరు సెప్టెంబర్ 26(తెలుగు రాష్ట్రం):**

మొగల్తూరు మండలం కొత్తోట గ్రామంలోని వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ బాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఉదయం భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయ ప్రాంగణంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామం, పరిసర ప్రాంతాల్లో నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆలయ కమిటీ తెలిపారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

### చలో విజయవాడ'కు ఉద్యోగుల

# తరలింపుపై నిషేధం

### అనుమతి లేని కార్యక్రమాలకు వెళితే

### చట్టపరమైన చర్యలు: ఎస్పీ నరసింహ కిషోర్

**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 26(తెలుగు రాష్ట్రం):**




గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 27న విజయవాడలో నిర్వహించతలపెట్టిన 'చలో విజయవాడ', ధర్నాలు, ర్యాలీలకు అనుమతులు లేవని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, ఐపీఎస్ స్పష్టం చేశారు. విజయవాడ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 163, పోలీసు చట్టం సెక్షన్ 30 ప్రకారం నిషేధాజ్ఞలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా నుంచి సచివాలయ ఉద్యోగులు 'చలో విజయవాడ' కార్యక్రమానికి తరలివెళ్లేందుకు అనుమతి లేదని ఎస్పీ పేర్కొన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా విజయవాడలో వరద ముంపు పరిస్థితులు, వినాయక నిమజ్జన కార్యక్రమాలు, ఊరేగింపులు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ వంటి విధుల్లో పోలీసు సిబ్బంది నిమగ్నమై ఉన్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడకుండా ఉండేందుకు సచివాలయ ఉద్యోగుల ధర్నా, ర్యాలీ కార్యక్రమాలకు అనుమతి నిరాకరించినట్లు వెల్లడించారు. జిల్లా పరిధిలో ఉద్యోగులను సమీకరించడం, వాహనాలు ఏర్పాటు చేయడం, విజయవాడకు తరలివెళ్లేందుకు ప్రోత్సహించడం వంటి చర్యలకు పాల్పడరాదని ఎస్పీ హెచ్చరించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న సచివాలయ సిబ్బంది ప్రస్తుత అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పోలీసు శాఖకు సహకరించాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వులు, ఉన్నతాధికారుల ఆదేశాలను ఉల్లంఘించి అనుమతి లేని కార్యక్రమాలకు తరలివెళ్లడం, ర్యాలీలు నిర్వహించడం లేదా రహదారుల దిగ్బంధానికి ప్రయత్నించడం వంటి చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డి. నరసింహ కిషోర్ హెచ్చరించారు.

### కాకినాడ జిల్లా ప్రజా పరిషత్తు ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్..

**కాకినాడ సెప్టెంబర్ 26(తెలుగు రాష్ట్రం):**



సెప్టెంబర్ 25 నుంచి నూతనంగా అమలులోకి వచ్చిన కాకినాడ జిల్లా ప్రజా పరిషత్తుకు ప్రత్యేక అధికారిగా శనివారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లా ప్రజా పరిషత్తు తొలి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ను జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, డిప్యూటీ సీఈవో శ్రీలలిత ప్రత్యేకంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఏవోలు ఎం.బుజ్జి బాబు, మూర్తి,జెడ్పీ వివిధ విభాగాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుదుర్పమ్మ గిరి ప్రదక్షిణను

# ప్రసిద్ధి చెందేలా చేద్దాం :ఎమ్మెల్యే అమిలినేని

### ఘనంగా కుందుర్పమ్మ 11వ హరిత గిరిప్రదక్షిణ ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని

**కుందుర్పి, సెప్టెంబర్26 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**

గ్రామస్థులు, గ్రామ పెద్దలు, హరిత ప్రేమికులు, పర్యావరణ పరిరక్షకులతో కలసి ఆంధ్రా అరుణాచలం కుందుర్పమ్మ (శివపురి) గిరి ప్రదక్షిణను మరింత అభివృద్ధి చేసుకుని దేశంలో పేరుగాంచేలా తయారు చేసుకుందామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు.శనివారం మండల కేంద్రంలోని కుందుర్పమ్మ( శివపురి) 11వ హరిత గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ముఖ్యఅతిథులుగా పాల్గొనగా అతిథులుగా కర్నూలు రేంజ్ హోమ్ గార్డ్స్ ఎస్పీ హనుమంతు, ప్రకృతి ప్రేమికుడు భాస్కర్ నాయుడు, లెనిన్ బాబు, ఎన్నారై డాక్టర్ మాధవి, కమిటీ సభ్యులు గ్రామస్థులు పాల్గొని 11వ హరిత గిరి ప్రదక్షిణను జ్యోతి వెలిగించి ప్రారంభించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్ల పాటు అందరం కష్టపడితే మన నియోజకవర్గం పూర్తిగా అభివృద్ధి చెందుతుందని, ప్రతి వ్యక్తికి చెట్టు అనేది చాలా అవసరమని అలాంటి చెట్లను ప్రతి ఒక్కరు నాటి వాటిని రక్షించాలని, అలాగే ఈ గిరి ప్రదక్షిణను అందరం కలసి ముందుకు తీసుకెలితే మన నియోజకవర్గానికి కూడా పేరు వస్తుందని, గిరి ప్రదక్షిణ జరిగే కొండ చుట్టూ ఎలా అభివృద్ధి చేయాలో కమిటీ సభ్యులు పెద్దలతో చర్చించి నిర్ణయం తీసుకుందామని, మన కుందుర్పి మండలంలో అనేకమైన శివాలయాలు, అమ్మవారి ఆలయాలు ఉన్నాయని ప్రతి ఆలయంలో కూడా నిత్య పూజలు చేసేందుకు పూజారులు ఉండటంతో భక్తి బావం ఎక్కువగా ఉందన్నారు..మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే పార్టీలకు అతీతంగా కలసి పనిచేస్తేనే సాధ్యమవుతుందని, కుందుర్పమ్మ ఆలయం చుట్టు ప్రహారి గోడ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని, నాకు వచ్చే వేతనం ఇప్పటి వరకు వాడుకోలేదని అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగిస్తానని తెలిపారు..2019-2024 మధ్య వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు సంబంధించి సరైన రికార్డ్స్ లేకపోవడం, కనీసం వాటిని సరి చేయకపోవడంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతులకు సంబందించిన వాటిని సరి చేసి రైతులకు పరిహారం వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని అందుకోసమే రెండేళ్ల సమయం పట్టిందని కానీ ముఖ్యమంత్రి ఇప్పటికే ఇరిగేషన్ క్యాలెండర్ విడుదల చేశారని వచ్చే 2028 మార్చి నాటికి బీటీపీ పూర్తి చేసి నీళ్లు ఇస్తామని తెలిపారని, అక్టోబర్ 2న మదనపల్లెలో మన దశ, దిశా మారబోయే రోజని ఆరోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి చేతుల మీదుగా హార్టికల్చర్ నిధుల ద్వారా వివిధ అభివృద్ధి పథకాలు ప్రారంభం













కాబోతున్నాయని హార్టికల్చర్ నిధులను కేంద్ర ప్రభుత్వం 40 వేలకోట్లు ఇస్తుంటే ప్రపంచ బ్యాంకు ద్వారా 60 వేలకోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ కోసం ఖర్చు చేస్తారని తెలిపారు..గిరి ప్రదక్షిణ కోసం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు 25,000 రూపాయలను అందజేశారు..

# 138 మంది ఎస్‌సీటీపీసీల పాసింగ్ అవుట్ పరేడ్ ఘనంగా నిర్వహణ






**రాజమహేంద్రవరం సెప్టెంబర్ 26(తెలుగు రాష్ట్రం):**

రాజమహేంద్రవరం 4వ ఐ.ఆర్. బెటాలియన్ కేంద్రంలో 2025--26 బ్యాచ్‌కు చెందిన 138 మంది ఎస్‌సీటీపీసీలు (ఏపీఎస్‌పీ) శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా పాసింగ్ అవుట్ పరేడ్‌ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐపీఎస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. 4వ ఐ.ఆర్. బెటాలియన్ కమాండెంట్ పి. సత్తిబాబు, ఇతర అధికారులు మంత్రికి పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న ట్రైనీ పోలీసుల గౌరవ వందనాన్ని మంత్రి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సమర్థవంతంగా పనిచేస్తోందన్నారు. పోలీస్ శాఖలోకి నూతనంగా అడుగుపెడుతున్న కానిస్టేబుళ్లు ప్రజల పట్ల బాధ్యత, అంకితభావం, క్రమశిక్షణ, నిజాయితీతో విధులు నిర్వహించాలని సూచించారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుని విధుల్లోకి అడుగుపెడుతున్న పోలీసులకు, వారి తల్లిదండ్రులకు మంత్రి అభినందనలు తెలిపారు. శిక్షణలో పొందిన నైపుణ్యాలను విధుల్లో సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మరింత మెరుగైన పోలీసు సేవలు అందించాలని అధికారులు సూచించారు. శిక్షణలో ఫైరింగ్, ఇండోర్, అవుట్‌డోర్ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ప్రొబేషనరీ కానిస్టేబుళ్లను మంత్రి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. బెస్ట్ ఇండోర్‌గా 1వ బెటాలియన్‌కు చెందిన బి. నవీన్, బెస్ట్ అవుట్‌డోర్‌గా ఏ. రాము నాయుడు, బెస్ట్ ఫైరర్‌గా ఎల్. శ్రీను, బెస్ట్ ఆల్‌రౌండర్‌గా 4వ బెటాలియన్‌కు చెందిన వి. నవీన్ ఎంపికయ్యారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పాటిల్ దేవరాజ్ మనీష్ ఐపీఎస్, సౌత్ జోన్ డీఎస్పీ ఏ. శివప్రియ, అసిస్టెంట్ కమాండెంట్లు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు, శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్‌సీటీపీసీలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
ఆగస్టు 27
ఆదివారం 2026
7

# ఘనమైన ఫేర్‌వెల్ లేకుండానే రిటైరైన భారత క్రికెట్ లెజెండ్స్ వీరే

**భారత క్రికెట్‌కు ఎన్నో విజయాలు అందించినప్పటికీ కొందరు దిగ్గజాలకు అధికారిక వీడ్కోలు మ్యాచ్ దక్కలేదు. వీవీఎస్ లక్ష్మణ్, హర్భజన్ సింగ్, జహీర్ ఖాన్, ఇర్ఫాన్ పఠాన్, శిఖర్ ధావన్, యువరాజ్ సింగ్, ఎంఎస్ ధోనీ వంటి స్టార్లు చివరి మ్యాచ్ లేకుండానే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికారు. వారి రిటైర్మెంట్, చివరి మ్యాచ్ వివరాలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి.**




భారత క్రికెట్ చరిత్రలో ఎంతోమంది ఆటగాళ్లు తమ అద్భుతమైన ప్రదర్శనలతో దేశానికి మరచిపోలేని విజయాలను అందించారు. కానీ ఎంతో మంది గొప్ప క్రికెటర్లు తమ సుదీర్ఘ కెరీర్ ముగించే సమయంలో ఎటువంటి అధికారిక ఫేర్‌వెల్ (ఖీఱతీవఔవశ్రీశ్రీ) మ్యాచ్‌ను ఆడే అవకాశం పొందలేదు. కొందరు చివరి మ్యాచ్ ఆడిన తర్వాత అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించగా, మరికొందరు జట్టుకు దూరమై చాలాకాలం తర్వాత ఆటకు వీడ్కోలు పలికారు. టెస్ట్ దిగ్గజాలు, వరల్డ్ కప్ హీరోలు, అత్యంత విజయవంతమైన కెప్టెన్ సైతం ఎలాంటి సాంప్రదాయ వీడ్కోలు లేకుండానే అంతర్జాతీయ క్రికెట్ నుంచి నిష్క్రమించారు. అలాంటి ప్రముఖ ఏడుగురు భారతీయ దిగ్గజ ఆటగాళ్లు ఎవరో చూద్దాం.

### వీవీఎస్ లక్ష్మణ్

టెస్ట్ క్రికెట్‌లో భారత్ తరపున అత్యంత సృజనాత్మక బ్యాటర్‌గా పేరుగాంచిన వీవీఎస్ లక్ష్మణ్ (ఎఙూ ౫ఖుఇఎఖుఅ) మొత్తం 134 టెస్టులు, 86 వన్డేలు ఆడి అద్భుత ఇన్నింగ్స్‌లు ఆడారు. అయితే 2012లో న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు కొద్దిగా ముందు ఆయన అంతర్జాతీయ క్రికెట్‌కు ఆకస్మిక రిటైర్మెంట్ ప్రకటించారు. దీంతో ఆయనకు మైదానంలో వీడ్కోలు పలికే అదృష్టం దక్కలేదు.

### హర్భజన్ సింగ్

స్పిన్ దిగ్గజం హర్భజన్ సింగ్ (ఖుతీఎష్ఘుయిఖఅ ౨ాఅఅస్త్రష్ట) భారత్ తరఫున టెస్టుల్లో 417 వికెట్లు, వన్డేల్లో 269 వికెట్లు పడగొట్టి ఎన్నో విజయాలు అందించారు. వన్డే మరియు టీ20 ప్రపంచ కప్‌లు గెలిచిన జట్టులో సభ్యుడిగా ఉన్న ఆయన, చివరిసారిగా 2016లో యూఏఈతో ఆడి.. ఆ తర్వాత 2021లో అన్ని రకాల క్రికెట్‌కు పూర్తిగా వీడ్కోలు పలికారు.

### జహీర్ ఖాన్

భారత పేస్ దళానికి వెన్నెముకగా నిలిచిన జహీర్ ఖాన్ (ఖష్త్రవవతీ ఖష్ఘుఅ), 2011 వన్డే ప్రపంచ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన తన చివరి అంతర్జాతీయ మ్యాచ్‌ను 2014లో న్యూజిలాండ్‌పై ఆడి ఆ తర్వాత ఏడాది రిటైర్ అయ్యారు.

### ఇర్ఫాన్ పఠాన్

ఇక ఇర్ఫాన్ పఠాన్ (×తీఖుఅ౯ూఫ్ష్ఘుఅ) తన చివరి మ్యాచ్‌లో శ్రీలంకపై అజేయంగా 29 పరుగులు చేసి, 5 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నప్పటికీ ఆయనకూ అధికారిక వీడ్కోలు మ్యాచ్ దక్కలేదు. తొలి టీ20 ప్రపంచ కప్ ఫైనల్‌లోనూ ఇర్ఫాన్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?గా నిలిచారు.

### శిఖర్ ధావన్, యువరాజ్ సింగ్, ఎంఎస్ ధోని

వన్డే ఓపెనర్‌గా అద్భుత రికార్డు కలిగిన శిఖర్ ధావన్ (౨ాష్ట్రఅఎష్ఘుతీ ఐష్ఘుఖుఅ) 2024లో అంతర్జాతీయ, దేశీయ క్రికెట్ నుంచి రిటైరయ్యారు. ఆయన చివరిసారిగా 2022లో బంగ్లాదేశ్‌తో వన్డే మ్యాచ్ ఆడాడు. ఇక 2011 ప్రపంచ కప్ హీరో, టోర్నమెంట్ విజేతగా నిలిచిన యువరాజ్ సింగ్ (ిబజతీఖుయి ౨ాఅఅస్త్రష్ట) 2019లో రిటైర్మెంట్ ప్రకటించగా, ఆయన చివరి వన్డే మాత్రం 2017లోనే వెస్టిండీస్‌పై జరిగింది.

చివరిగా భారత్ అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా పేరుగాంచిన ఎంఎస్ ధోని (వీూ ఐష్త్రశీఅఱ) కూడా ఎలాంటి వీడ్కోలు మ్యాచ్ లేకుండానే మైదానాన్ని వీడారు. 2019 ప్రపంచ కప్ సెమీఫైనల్ ఆయన ఆడిన చివరి మ్యాచ్ కాగా.. ఆగస్ట్ 15, 2020న ఒక సాధారణ ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ ద్వారా ఆయన రిటైర్మెంట్ ప్రకటించి కోట్లాది అభిమానులను భావోద్వేగానికి గురిచేశారు.

## ఆసియా క్రీడలు: కబడ్డీలో అమ్మాయిల సత్తా.. భారత్ ఖాతాలో మరో గోల్డ్




ఆసియా క్రీడలు 2026లో భారత మహిళల కబడ్డీ జట్టు స్వర్ణ పతకాన్ని ముద్దాడింది. ఉత్కంఠభరిత ఫైనల్ మ్యాచ్‌లో ఇరాన్‌పై 37-33 పాయింట్ల తేడాతో అద్భుత విజయం సాధించింది. ఈ గెలుపుతో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత జట్టు తమ టైటిల్‌ను విజయవంతంగా నిలబెట్టుకుంది. మ్యాచ్ ఆరంభం నుంచి చివరి వరకు హోరాహోరీగా సాగింది. ద్వితీయార్థంలో ఒక దశలో 36-31 తేడాతో భారత్ ఆధిక్యంలో ఉన్నప్పటికీ, ఇరాన్ గట్టి పోటీ ఇచ్చింది. అయితే, చివరి నిమిషాల్లో భారత అమ్మాయిలు ఒత్తిడిని అధిగమించి కీలక పాయింట్లు సాధించారు. ఫైనల్ విజిల్ మోగేసరికి నాలుగు పాయింట్ల ఆధిక్యంతో స్వర్ణాన్ని ఖాయం చేసుకున్నారు.

ఈ విజయంతో భారత పతకాల సంఖ్య 27కి (3 స్వర్ణాలు, 11 రజతాలు, 13 కాంస్యాలు) చేరింది. ఈరోజు దేశానికి అందిన నాలుగో పతకం ఇది. ఇక, కాసేపట్లో జరగనున్న పురుషుల కబడ్డీ ఫైనల్‌లో కూడా భారత జట్టే ఇరాన్‌తో తలపడనుండటంతో క్రీడాభిమానుల్లో ఆసక్తి రెట్టింపైంది.

## ఏషియన్ గేమ్స్‌లో సింధు జోరు.. ప్రీ-క్వార్టర్స్‌కు దూసుకెళ్లిన స్టార్ షట్లర్

- **రౌండ్-16లోకి దూసుకెళ్లిన సింధు**
- **చియు పిన్-చియాన్‌పై 21-19, 21-14తో గెలుపు**
- **తొలి గేమ్‌లో 10-11తో వెనుకబడ్డ సింధు**
- **రెండో గేమ్‌లో 21-14తో సునాయాస విజయం**
- **రౌండ్-16లో మియాజాకితో సింధు పోటీ**

ఏషియన్ గేమ్స్‌లో భారత స్టార్ షట్లర్ పీవీ సింధు దూసుకెళుతోంది. మహిళల సింగిల్స్ రెండో రౌండ్‌లో చైనీస్ తైపీకి చెందిన చియు పిన్-చియాన్‌పై 21-19, 21-14 తేడాతో విజయం సాధించింది. దీంతో రౌండ్-16 (ప్రీక్వార్టర్ ఫైనల్) లోకి ప్రవేశించింది. తొలి గేమ్‌లో సింధుకు ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదురైంది. బ్రేక్ సమయానికి ఆమె 10-11తో వెనుకబడింది. ఆ తర్వాత పుంజుకున్న సింధు ఆధిక్యంలోకి వచ్చింది. రెండు గేమ్ పాయింట్లను చేజార్చుకున్నప్పటికీ.. మూడో గేమ్ పాయింట్‌ను సద్వినియోగం చేసుకుని తొలి గేమ్‌ను 21-19తో సొంతం చేసుకుంది. రెండో గేమ్‌లో సింధు మరింత దూకుడుగా ఆడింది. బ్రేక్ సమయానికి 11-7తో ఆధిక్యంలో నిలిచింది. ఆ తర్వాత ప్రత్యర్థికి ఎలాంటి అవకాశం ఇవ్వకుండా 21-14తో గేమ్‌ను ముగించింది. 2-0తో మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. రౌండ్-16లో సింధు జపాన్‌కు చెందిన తోమోకా మియాజాకితో తలపడనుంది. ఈ మ్యాచ్ శనివారమే జరగనుంది. గతంలో ఇదే ఏషియన్ గేమ్స్‌లో మహిళల టీమ్ క్వార్టర్‌ఫైనల్లో భారత్.. జపాన్ చేతిలో ఓడింది. గత హాంగ్‌జౌ ఏషియన్ గేమ్స్‌లో మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోనే సింధు నిష్క్రమించింది. ఈసారి పతకం సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగింది. ఇక భారత యువ షట్లర్ ఉన్నతి హుడా కూడా రౌండ్-16కు చేరింది. రెండో రౌండ్‌లో మలేషియాకు చెందిన వాంగ్ లింగ్ చింగ్‌పై 21-14, 20-22, 21-9తో గెలిచింది. మరోవైపు, పురుషుల సింగిల్స్ విభాగంలో ఆయుష్ శెట్టి కజకిస్థాన్‌కు చెందిన మఖ్సుత్




తజిబుల్లయేవ్‌పై 21-7, 21-7తో విజయం సాధించాడు. అయితే లక్ష్యసేన్ రెండో రౌండ్‌లో సింగపూర్‌కు చెందిన లోహ్ కీన్ యూపై 12-21, 21-15, 14-21తో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించాడు.

## నాకు 2027 ప్రపంచకప్పే ఆఖరిది.. గెలిచేందుకు ఏమైనా చేస్తా: కోహ్లీ

**వెస్టిండీస్‌తో రేపటి నుంచి ప్రారంభం కానున్న వన్డే సిరీస్**

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన కెరీర్‌కు సంబంధించి ఒక కీలక ప్రకటన చేశాడు. 2027లో దక్షిణాఫ్రికా వేదికగా జరగబోయే ఐసీసీ వన్డే ప్రపంచకప్ తన కెరీర్‌లో ఆఖరిదని స్పష్టం చేశాడు. ఆ మెగా టోర్నీని గెలిచి, కెరీర్‌ను ఘనంగా ముగించడమే తన లక్ష్యమని, దానికోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నాడు. వెస్టిండీస్‌తో రేపటి నుంచి ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌కు ముందు 'జియోస్టార్'తో మాట్లాడుతూ కోహ్లీ ఈ వ్యాఖ్యలు చేశాడు. 50 ఓవర్ల ప్రపంచకప్ ప్రాముఖ్యతను వివరిస్తూ కోహ్లీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "50 ఓవర్ల ప్రపంచకప్‌లో ఉండే ఉత్కంఠ మరే టోర్నీలోనూ ఉండదు. ఒకే రోజులో దాదాపు రెండున్నర టీ20 మ్యాచ్‌లు ఆడినంత శ్రమ ఉంటుంది. ఆ తీవ్రతను దాదాపు 10 మ్యాచ్‌ల పాటు విదేశీ గడ్డపై కొనసాగించడం చాలా పెద్ద విషయం. అది శారీరకంగా, మానసికంగా ఎంతో పరీక్షిస్తుంది" అని కోహ్లీ వివరించాడు. "భారత్ తరఫున నేను ఆడబోయే చివరి ప్రపంచకప్ ఇదే.




అదే నాకు గొప్ప ప్రేరణ. నా సర్వస్వాన్ని పణంగా పెట్టి ఆడాలనుకుంటున్నాను. ప్రపంచకప్ గెలవడమే మా అంతిమ లక్ష్యం. దానికోసం ఎలాంటి త్యాగానికైనా నేను సిద్ధం" అని విరాట్ అన్నాడు. ప్రపంచకప్ చరిత్రలో కోహ్లీకి అద్భుతమైన రికార్డు ఉంది. ఇప్పటివరకు 37 వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌లలో 59.83 సగటుతో 1,795 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు, 12 అర్ధ సెంచరీలు ఉన్నాయి. తన మొత్తం వన్డే కెరీర్‌లో 302 ఇన్నింగ్స్‌లలో 54 సెంచరీలతో 14,941 పరుగులు సాధించాడు.ఇదే సమయంలో మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ప్రపంచకప్‌పై తన అభిప్రాయాన్ని పంచుకున్నాడు. అయితే, దీనిని తాను అసంపూర్తిగా మిగిలిపోయిన పనిగా భావించడం లేదని అన్నాడు. "నేను ఆడుతున్నంత కాలం, ముందు ఎప్పుడూ ఒక కొత్త లక్ష్యం ఉంటుంది. ఇప్పుడు నా దృష్టి రాబోయే ప్రపంచకప్‌పై ఉంది" అని రోహిత్ తెలిపాడు. "ఐసీసీ టోర్నమెంట్‌లలో ఆడటం ఒక ప్రత్యేకమైన సవాల్. వేర్వేరు ప్రత్యర్థులతో, భిన్నమైన వేదికలపై ఆడాల్సి ఉంటుంది. అందుకు తగ్గట్టుగా సన్నద్ధం కావాలి" అని పేర్కొన్నాడు. టీమిండియా కొత్త హోమ్ సీజన్ రేపటి వెస్టిండీస్‌తో జరిగే తొలి వన్డేతో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 2 గంటలకు మొదలవుతుంది. జియోహాట్‌స్టార్, స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం కానుంది

## ఆసియా క్రీడలు: కబడ్డీలో భారత్ డబుల్ గోల్డ్..

### ఇరాన్‌ను ఓడించి పురుషుల జట్టు స్వర్ణం కైవసం




ఆసియా క్రీడల్లో భారత కబడ్డీ జట్లు స్వర్ణ పతకాలతో మెరిశాయి. నేడు జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్స్‌లో పురుషుల, మహిళల జట్లు రెండూ ఇరాన్‌ను ఓడించి తమ టైటిళ్లను విజయవంతంగా నిలబెట్టుకున్నాయి. దీంతో భారత కబడ్డీ ఒకే రోజు రెండు స్వర్ణాలను ఖాతాలో వేసుకుని సంబరాలు చేసుకుంది. పురుషుల ఫైనల్ ఆద్యంతం హోరాహోరీగా సాగింది. భారత జట్టు 40-34 తేడాతో ఇరాన్‌పై విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఒక దశలో ఇరు జట్ల స్కోర్లు 20-20తో సమంగా నిలిచాయంటే పోరు ఎంత తీవ్రంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. అయితే, కీలక సమయంలో పుంజుకున్న భారత క్రీడాకారులు ఇరాన్‌పై పైచేయి సాధించి విజయాన్ని అందుకున్నారు. వరుసగా ఏడుసార్లు స్వర్ణాలు గెలిచిన భారత పురుషుల జట్టు, 2018 జకార్తా గేమ్స్‌లో ఇరాన్ చేతిలో ఓడి నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది. అయితే, ఆ తర్వాత పుంజుకుని 2023లో టైటిల్ గెలిచి, ఇప్పుడు దాన్ని నిలబెట్టుకుని మరోసారి తమ ఆధిపత్యాన్ని నిరూపించుకుంది. అంతకుముందు జరిగిన మహిళల ఫైనల్‌లో కూడా భారత జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచింది. ఇరాన్‌పై 37-34 తేడాతో గెలిచి స్వర్ణం కైవసం చేసుకుంది. దీంతో రెండు విభాగాల్లోనూ ఇరాన్‌ను ఓడించి భారత్ డబుల్ గోల్డ్ సాధించినట్టయింది.

## టీమిండియాకు గుడ్ న్యూస్.. తొలి వన్డేకు శుభ్‌మన్ గిల్ రెడీ



వెస్టిండీస్‌తో ఆదివారం జరగనున్న తొలి వన్డేకు ముందు టీమిండియాకు ఊరట లభించింది. కెప్టెన్, స్టార్ ఓపెనర్ శుభ్‌మన్ గిల్ గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాడని, మ్యాచ్ ఆడేందుకు అతను పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నాడని భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టం చేశాడు. మ్యాచ్‌కు ముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించాడు. రేపు (సెప్టెంబరు 27) టీమిండియా, వెస్టిండీస్ మధ్య తిరువనంతపురంలోని గ్రీన్ ఫీల్డ్ స్టేడియంలో తొలి వన్డే జరగనుంది. ఈ నేపథ్యంలో శుక్రవారం నాటి ప్రాక్టీస్ సెషన్‌లో ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ వేసిన బంతి గిల్ కుడి మోచేతికి బలంగా తాకింది. దీంతో మైదానంలోనే సుమారు 20 నిమిషాల పాటు అతనికి ప్రాథమిక చికిత్స అందించారు. ఈ పరిణామంతో గిల్ ఫిట్‌నెస్‌పై ఆందోళనలు వ్యక్తమయినప్పటికీ, గిల్ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నాడు, మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు" అని కోటక్ స్పష్టం చేయడంతో ఆ అనుమానాలకు తెరపడింది. ఇదే క్రమంలో యశస్వి జైస్వాల్‌కు తుది జట్టులో చోటు దక్కకపోవడంపై కోటక్ స్పందించాడు. "జట్టులో ప్రస్తుతం తీవ్రమైన పోటీ నెలకొంది. చాలా మంది ఆటగాళ్లు అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. జైస్వాల్ అత్యంత ప్రతిభావంతుడైన ఆటగాడనడంలో సందేహం లేదు. అయితే రోహిత్, గిల్ ఓపెనర్లుగా కొనసాగుతుండటంతో అతనికి అవకాశం లభించడం లేదు. ఇది కేవలం జట్టు సమీకరణాల్లో భాగమే తప్ప, అతనికి జరుగుతున్న అన్యాయం కాదు" అని వివరించాడు. వన్డే జట్టులోకి పునరాగమనం చేసిన సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా గురించి మాట్లాడుతూ.. అతని అనుభవం జట్టుకు ఎంతో కీలకమని కొటక్ ప్రశంసించాడు. "జడేజా అద్భుతమైన ఆల్‌రౌండర్. బ్యాటింగ్, బౌలింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ అతను ప్రపంచస్థాయి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తాడు. రోహిత్, విరాట్, జడేజా వంటి సీనియర్ల అనుభవం జట్టుకు అదనపు బలాన్నిస్తుంది" అని పేర్కొన్నాడు.

## వర్షం పుణ్యమా అని క్వార్టర్స్‌కు చేరిన అఫ్ఘానిస్థాన్..

### భారత్‌తో తలపడేది ఎప్పుడంటే?

**ఏషియన్ గేమ్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో జపాన్, నేపాల్ మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. దీంతో అంపైర్లు రెండు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. అంతకుముందు అఫ్ఘానిస్థాన్ చేతిలో ఓడిపోయిన జపాన్ జట్టు ఈ మ్యాచ్ కూడా రద్దు కావడంతో కేవలం ఒకే ఒక్క పాయింట్‌తో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. మరోవైపు నేపాల్ జట్టు మూడు పాయింట్లతో గ్రూప్‌లో అగ్రస్థానంలో నిలిచింది.**




### అఫ్ఘానిస్థాన్‌కు కలిసొచ్చిన అదృష్టం

జపాన్, నేపాల్ మధ్య మ్యాచ్ రద్దు కావడం అఫ్ఘానిస్థాన్ జట్టుకు నిజంగా ఒక వరంలా మారింది. టోర్నమెంట్‌లో భాగంగా అఫ్ఘాన్ జట్టు తొలి మ్యాచ్‌లో జపాన్‌పై విజయం సాధించినప్పటికీ, రెండో మ్యాచ్‌లో నేపాల్ చేతిలో ఓటమి చవిచూసింది. దీంతో ఆ జట్టు తదుపరి దశకు అర్హత సాధించడం చాలా కష్టంగా మారింది. అయితే చివరి నిమిషంలో వర్షం రూపంలో వచ్చిన అదృష్టం వల్ల జపాన్-నేపాల్ మ్యాచ్ రద్దయి, అఫ్ఘానిస్థాన్ జట్టు ఎలాంటి అడ్డంకులు లేకుండా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించింది. ఈ అద్భుత పరిణామంతో అఫ్ఘాన్ క్యాంప్‌లో ఆనందాలు వెల్లివిరిశాయి.

### భారత్ -- అఫ్ఘానిస్థాన్ క్వార్టర్ ఫైనల్ సమరం

నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌లో ప్రవేశించిన బలమైన టీమిండియా ఇప్పుడు అఫ్ఘానిస్థాన్‌తో తలపడనుంది. ఈ హై-వోల్టేజ్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28, సోమవారం రోజున నిషిన్ ప్రాంతంలోని కొరోగి స్పోర్ట్స్ పార్క్‌లో జరగనుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ ఉదయం సరిగ్గా 10:00 గంటలకు ప్రారంభం కానుంది. ఇరు జట్లు నువ్వా నేనా అన్నట్టు తలపడటానికి సిద్ధమవుతుండటంతో క్రికెట్ అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

### మ్యాచ్ లైవ్ టెలికాస్ట్ వివరాలు

భారత్, అఫ్ఘానిస్థాన్ మధ్య జరగనున్న ఈ కీలక క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌ను భారతదేశంలో టెలివిజన్ ద్వారా సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెళ్లలో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. అలాగే మొబైల్ లేదా ఇతర డిజిటల్ పరికరాల్లో చూడాలనుకునే ప్రేక్షకులు సోని లివ్ యాప్ ద్వారా ఈ మ్యాచ్‌ను లైవ్ స్ట్రీమింగ్ వీక్షించవచ్చు.

### ఏషియన్ గేమ్స్ కోసం భారత జట్టు వి

ఈ టోర్నమెంట్ కోసం ప్రకటించిన భారత బలమైన జట్టు వివరాలు ఇలా ఉన్నాయి: శ్రేయాస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, విప్రజ్ నిగమ్, రవి బిష్ణోయ్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వైభవ్ సూర్యవంశీ, యశ్ ఠాకూర్.

## మా సినిమా టాక్ రివర్స్‌లో ఉంది: 'ప్యారడైజ్' విజయంపై నాని




నేచురల్ స్టార్ నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో వచ్చిన 'ది ప్యారడైజ్' చిత్రంపై ప్రేక్షకులనుంచి వస్తున్న స్పందన చాలా కొత్తగా ఉందని నాని అన్నారు. శనివారం జరిగిన చిత్ర యూనిట్ ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ, సాధారణంగా ఉదయం పాజిటివ్ టాక్‌తో మొదలై సాయంత్రానికి మిశ్రమ స్పందన వచ్చే సినిమాలకు భిన్నంగా, తమ సినిమాకు షో షోకి ఆదరణ పెరుగుతోందని చెప్పారు. తమ చిత్రానికి అన్ని చిత్రాలకంటే రివర్స్‌గా మిక్స్ టాక్ వచ్చి, ఆ తర్వాత పాజిటివ్ టాక్ వచ్చిందని అన్నారు.

"ఈ సినిమా విషయంలో నాకు ప్రతిదీ కొత్తగానే అనిపించింది. మేం ఈ సినిమాను రూపొందించిన విధానం, చిత్రీకరణ జరిపిన ప్రదేశాల్లోని పరిస్థితులు, ట్రైలర్ లేకుండానే సినిమాను విడుదల చేయడం, రిలీజ్‌కు ముందు నెలకొన్న ఉత్కంఠ... ఇలా అన్నీ మాకు కొత్త అనుభవాలే. ఒక సరికొత్త సినిమా చేస్తున్నామని, ప్రేక్షకులకు ఒక వినూత్నమైన అనుభూతిని అందిస్తున్నామని బలంగా నమ్మాం. అయితే, ప్రేక్షకుల నుంచి స్పందన కూడా ఇంత కొత్తగా, ఇంత అద్భుతంగా ఉంటుందని మేము ఊహించలేదు. ఇది నాకు వ్యక్తిగతంగా ఎప్పటికీ గుర్తుండిపోయే ఒక ప్రత్యేకమైన అనుభవం. నేను ఇండస్ట్రీకి వచ్చి ఎన్నో సినిమాలు చేశాను. ఈ మధ్యకాలంలో నేను గమనిస్తున్నదేమిటంటే, సినిమాలు విడుదలైన రోజు ఉదయం చాలా పాజిటివ్ స్పందనతో మొదలవుతాయి. కానీ, సాయంత్రానికి వచ్చేసరికి ఆ టాక్ కాస్తా మిక్స్‌డ్‌గా మారిపోతుంది. మా 'ప్యారడైజ్' సినిమా విషయంలో దీనికి పూర్తి భిన్నంగా జరిగింది. విడుదల రోజున ప్రీమియర్ షోలతో ఒకరకమైన స్పందనతో మొదలై, ఆ తర్వాత ప్రదర్శించే ప్రతి షోతో పాజిటివిటీ పెరుగుతూ వచ్చింది. ప్రేక్షకుల నుంచి ఆదరణ అంతకంతకూ మెరుగవుతూ వచ్చింది. ఈ మధ్య కాలంలో ఒక సినిమాకు ఇలాంటి అద్భుతమైన స్పందన రావడం నేను చూడలేదు. మేమందరం చాలా నిబద్ధతతో, అంకితభావంతో ఈ సినిమా చేశాం. ప్రారంభంలో రకరకాల స్పందనలు వచ్చినప్పుడు వాటన్నిటినీ స్వీకరించాం. ఇప్పుడు ప్రేక్షకులు ఇంతగా ప్రేమను కురిపిస్తున్నప్పుడు, ఆ ఆదరణను, వారి ప్రేమను అంతే గౌరవంగా స్వీకరించాల్సిన సమయం వచ్చింది. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను తమ సొంత సినిమాగా భావించి, అందులోని చిన్నచిన్న సందర్భాలను కూడా ఆస్వాదిస్తూ, వాటిని సెలబ్రేట్ చేసుకుంటుంటే మాకు చాలా సంతోషంగా అనిపించింది. తెలుగు ప్రేక్షకుల రుణం నేను ఎప్పటికీ తీర్చుకోలేను. వారు తమ అభిప్రాయాలను చాలా నిజాయితీగా, నిర్మొహమాటంగా చెబుతారు. అలాంటి గొప్ప ప్రేక్షకులు ఉన్నంతకాలం తెలుగు సినిమా ఉన్నత స్థాయిలో ఉంటుంది. మా చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 'ప్యారడైజ్' ఒక హీరో సినిమా కాదు. ఈ సినిమా కోసం కేవలం హీరోనే ఎక్కువగా కష్టపడ్డాడని ఎవరూ చెప్పలేరు. ఎందుకంటే, ఈ చిత్రంలో చిన్న పాత్రలు పోషించిన వారి నుంచి ప్రతి ఒక్కరూ ఎంత కష్టపడ్డారో నేను దగ్గరుండి చూశాను. వర్షంలో తడుస్తూ రోజుల తరబడి ఈ సినిమాను నమ్మి పనిచేశారు. మీరందరూ 'ప్యారడైజ్' చిత్రానికి నిజమైన హీరోలు. ప్రతి పాత్రధారి, ప్రతి కళాకారుడు, ప్రతి సాంకేతిక నిపుణుడు, ప్రతి అసిస్టెంట్ డైరెక్టర్... అందరూ నిద్రలేని రాత్రులు గడిపి పనిచేశారు. మీ కష్టానికి నా హ్యాట్సాఫ్. అనిరుధ్ అద్భుతమైన సంగీతం అందించాడు. అతను ఇచ్చిన సంగీతం వల్లే తెలుగు రాష్ట్రాల్లోని ప్రేక్షకులు థియేటర్లకు తరలివచ్చారు. సాయి ఈ సినిమాకి ఎంతో సమయం కేటాయించి కష్టపడ్డాడు. ఈ సినిమా విడుదల తర్వాత వచ్చిన స్పందన ఒక తుపానులా ఉంది. ఎక్కడికి వెళ్లినా, ఎవరిని కలిసినా ఒకటే టాపిక్... 'ప్యారడైజ్' విజయం. 2026లో అత్యధికంగా వినిపించిన సినిమా 'ప్యారడైజ్'. ఈ విజయాన్ని మాకు అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా నా హృదయపూర్వక ధన్యవాదాలు" అంటూ నాని తన స్పీచ్ ముగించారు. ఈ కార్యక్రమంలో నటులు ప్రియదర్శి, సంపూర్ణేశ్ బాబు కూడా పాల్గొని తమ పాత్రలకు వస్తున్న స్పందన పట్ల సంతోషం వ్యక్తం చేశారు.



## వచ్చే నెల నుంచి కల్కి-2 షూటింగు స్టార్ట్

పాన్ ఇండియా రెబెల్ స్టార్ ప్రభాస్ ప్రస్తుతం 'స్పిరిట్', 'ఫౌజీ' చిత్రాల చిత్రీకరణలో బిజీగా ఉన్నప్పటికీ, అత్యంత భారీ అంచనాలున్న సైన్స్ ఫిక్షన్ దృశ్యకావ్యం 'కల్కి 2898 ADµ సీక్వెల్‌పై దృష్టి సారించినట్లు సినీ వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెల నుంచే 'కల్కి-2' రెగ్యులర్ షటింగ్ శరవేగంగా ప్రారంభం కానుంది. ఈ కొత్త షెడ్యూల్‌లో ప్రభాస్‌తో పాటు బిగ్ బి అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె వంటి అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన కీలక నటీనటులు పాల్గొనబోతున్నారు. మొదటి భాగం ముగింపులో కురుక్షేత్ర యుగంలోని కర్ణుడి అవతారం, యాస్కిన్ శక్తుల మధ్య పోరాటంపై ఇచ్చిన హైప్ వల్ల, ఈ రెండో భాగం షటింగ్ ప్రారంభం కానుండటం సినీ అభిమానుల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

**2027 నాటికి చిత్రీకరణ పూర్తి: దర్శకుడు నాగ్ అశ్విన్ మాస్టర్ ప్లాన్**

2024లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ప్రపంచవ్యాప్తంగా రూ. 1200 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన 'కల్కి 2898 ూఱ' సాధించిన ఘన విజయాన్ని దృష్టిలో ఉంచుకుని, దర్శకుడు నాగ్ అశ్విన్ రెండో భాగాన్ని మరింత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. విజువల్ ఎఫెక్ట్స్, అధునాతన నిర్మాణ విలువలతో రూపుదిద్దుకోనున్న ఈ సినిమా చిత్రీకరణను 2027 ప్రథమార్ధం నాటికి పూర్తి చేయాలని మేకర్స్ భావిస్తున్నారు. తొలి భాగంలో మిగిలిపోయిన అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడమే కాకుండా, మహాభారత ఘట్టాలు మరియు కాళీ యుగపు అంతిమ ఘట్టాలను ఈ సీక్వెల్‌లో అత్యంత గ్రాండ్‌గా చూపించబోతున్నట్లు సమాచారం.

## 'దృశ్యం 3'కి అక్షయ్ ఖన్నా షాక్..

### నటుడిపై దర్శకుడి తీవ్ర ఆగ్రహం




బాలీవుడ్ ప్రముఖ నటుడు అజయ్ దేవగణ్ కథానాయకుడిగా రూపొందుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'దృశ్యం 3' సెట్స్‌పైకి వెళ్లే ముందే వివాదాల్లో చిక్కుకుంది. సినిమా షటింగ్ ప్రారంభానికి కేవలం వారం రోజుల ముందు, కీలక పాత్ర కోసం ఎంపికైన నటుడు అక్షయ్ ఖన్నా ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారు. ఈ అనూహ్య పరిణామంపై చిత్ర దర్శకుడు అభిషేక్ పాఠక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఉదంతంపై ఆయన స్పందిస్తూ, "ఒక నటుడు ఒప్పందంపై సంతకం చేసి, పారితోషికం అందుకున్న తర్వాత అర్థాంతరంగా సినిమా నుంచి తప్పుకోవడం సరైన పద్ధతి కాదు. వారి బాధ్యతారాహిత్యం వల్ల నిర్మాతలు తీవ్ర ఒత్తిడికి గురవుతారు. రోజుకు రూ. 2,000 నుంచి రూ. 3,000 సంపాదించే ఎంతో మంది సినీ కార్మికుల జీవనోపాధిపై ఇది ప్రభావం చూపుతుంది. ఏవైనా అభ్యంతరాలు ఉంటే ముందే చర్చించి పరిష్కరించుకోవాలి" అని పేర్కొన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే నటులను కట్టడి చేసేందుకు చిత్ర పరిశ్రమలో కఠినమైన చట్టాలు, నిబంధనలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, ఈ వ్యవహారంలో చిత్ర నిర్మాత, అభిషేక్ తండ్రి కుమార్ మంగత్ పాఠక్ ఇప్పటికే అక్షయ్ ఖన్నాకు లీగల్ నోటీసులు పంపారు. అక్షయ్ తప్పుకోవడంతో, ఆయన పోషించాల్సిన ఐజీ తరుణ్ అహ్లావత్ పాత్రను చిత్ర బృందం పూర్తిగా మార్చివేసింది. ఆ స్థానంలో ఎస్పీ రాజ్‌వీర్ సింగ్ తోమర్ అనే మరో శక్తిమంతమైన పాత్రను సృష్టించి, ఆ పాత్ర కోసం నటుడు జైదీప్ అహ్లావత్‌ను ఎంపిక చేశారు. 'దృశ్యం' ఫ్రాంచైజీలో చివరి భాగంగా రానున్న ఈ చిత్రంలో అజయ్ దేవగణ్, శ్రియ, టబు, ఇషితా దత్తా ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను 2026 అక్టోబర్ 2న విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది.

## 'కాకా' అప్డేట్ ఇచ్చిన జోష్ పెంచిన చిరంజీవి




: మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు కేఎస్ రవీంద్ర (బాబీ) కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న రెండవ చిత్రం 'కాకా' షటింగ్ శరవేగంగా సాగుతోంది. ఇటీవలే జరిగిన 'సిగ్మా' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న చిరంజీవి ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన ఆసక్తికర వివరాలను పంచుకోవడంతో మెగా అభిమానుల్లో తీవ్ర ఉత్సాహం నెలకొంది. సినిమాకు సంబంధించి ఇప్పటికే ఫస్టాఫ్ (తొలి సగం) చిత్రీకరణ పూర్తిగా ముగిసిందని, అంతేకాకుండా సెకండాఫ్ కూడా దాదాపు 30 శాతం పూర్తయిందని ఆయన స్పష్టం చేశారు. ఫస్టాఫ్ ఎడిట్ కాపీ రీ-రికార్డింగ్ పనుల కోసం ఇప్పటికే ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ హ్యాండోవర్ చేసినట్లు వెల్లడించడం ఈ ప్రాజెక్ట్ ఏ స్థాయిలో పక్కా ప్లానింగ్‌తో జరుగుతుందో తేటతెల్లం చేస్తోంది.

**సంక్రాంతి బరిలో 'కాకా': డబ్బింగ్ పనులకు శ్రీకారం**

సినిమా నిర్మాణ పనులు అనుకున్న సమయానికి పూర్తవుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ మరియు పోస్ట్-ప్రొడక్షన్ పనులను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా దర్శకుడు బాబీ నిన్నటి నుంచే డబ్బింగ్ కార్యక్రమాలను కూడా అధికారికంగా ప్రారంభించారు. సంక్రాంతి పండుగ కానుకగా ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరి 13న ప్రపంచవ్యాప్తంగా ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మునుపటి కాంబోలో వచ్చిన బ్లాక్‌బస్టర్ విజయాన్ని అధిగమించేలా బాబీ ఈ చిత్రాన్ని పవర్‌ఫుల్ మాస్ ఎలిమెంట్స్‌తో తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. మెగాస్టార్ స్వయంగా ఇచ్చిన ఈ అప్‌డేట్‌తో సంక్రాంతి రేసులో 'కాకా' మూవీపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.

## అడవిలోని అద్భుతాన్ని వెదుకుతూ వెళ్లిన 'ఫొటోగ్రాఫర్' .. ఓటీటీలో!



తమిళంలో రూపొందిన ఫాంటసీ టచ్ తో కూడిన ఒక మిస్టరీ థ్రిల్లర్ ఇప్పుడు ఓటీటీకి వచ్చేసింది. ఆ సినిమా పేరే 'ఫొటోగ్రాఫర్'. ఆగస్టు 7వ తేదీన థియేటర్లకు వచ్చిన ఈ సినిమా, ఈ నెల 25వ తేదీ నుంచి ఓటీటీలో అందుబాటులోకి వచ్చింది. దర్శకుడిగా .. హీరోగా అష్రఫ్ అలీ చేసిన సినిమా ఇది. ఈ సినిమాకి కథను అందించింది కూడా ఆయనే. అలాంటి ఈ సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వారు దక్కించుకున్నారు. తమిళంతో పాటు ఇతర ప్రాంతీయ భాషల్లో ఈ సినిమాను అందుబాటులోకి తెచ్చారు. ఇది ఒక ఫొటోగ్రాఫర్ చుట్టూ తిరిగే కథ. 'వీరా' ఒక ఫొటోగ్రాఫర్ .. తన టాలెంట్ పై తనకి విపరీతమైన నమ్మకం ఉంటుంది. కానీ సరైన గుర్తింపు లభించకపోవడం అతనిని నిరాశపరుస్తూ ఉంటుంది. ఏదైనా ఒక అద్భుతం చేయాలనే పట్టుదలతో అతను ఉంటాడు. అడవిలోని ఒక సీక్రెట్ ప్లేస్ లో ప్రకృతి సహజంగా జరిగే ఒక అద్భుతాన్ని గురించిన విషయం అప్పుడే అతనికి గుర్తొస్తుంది. దానిని తన కెమెరాలో బంధిస్తే తన కోరిక నెరవేరుతుందని భావిస్తాడు. ఆ వెంటనే అడవికి బయలుదేరుతాడు. వీరా అడవిలోకి ప్రవేశించినప్పుడు చాలా సరదాగా .. ఆహ్లాదంగా అనిపిస్తుంది. ఆ తరువాత అతను డీప్ ఫారెస్టులోకి వెళుతున్న కొద్దీ వాతావరణం మారిపోతూ ఉంటుంది. తనని ఏవో అదృశ్య శక్తులు అనుసరిస్తున్నట్టు .. తనకి తెలియకుండానే తాను ప్రమాదంలోకి వెళుతున్నట్టుగా అనిపిస్తుంది. అది నిజమేననే విషయంలో స్పష్టత రావడానికి అతనికి ఎక్కువ సమయం పట్టదు. అప్పుడు అతను ఏం చేస్తాడు? అక్కడి నుంచి ఎలా బయటపడతాడు? అసలు అక్కడ ఏం జరుగుతోంది? అనేది కథ.

## 1000 కోట్ల టార్గెట్‌తో వస్తున్న 'జైలర్ 2'..

### ఆ రోజే గ్రాండ్ రిలీజ్!




రజనీకాంత్ సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో బ్లాక్‌బస్టర్లు ఉన్నప్పటికీ, 'జైలర్' చిత్రం ఒక ప్రత్యేకమైన మైలురాయిగా నిలిచింది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ?600 కోట్లకు పైగా వసూళ్లను సాధించి, అతివేగంగా ఈ మార్కును అందుకున్న చిత్రాల్లో ఒకటిగా నిలిచింది. రజనీకాంత్ బాక్సాఫీస్ ఛరిష్మా ఏమాత్రం తగ్గలేదని ఈ సినిమా నిరూపించింది. ఇప్పుడు ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్‌కు సీక్వెల్‌గా 'జైలర్ 2' శరవేగంగా సిద్ధమవుతోంది. దాదాపు ?300 కోట్లకు పైగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం దసరా కానుకగా అక్టోబర్ 15న థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల కానుంది. బాక్సాఫీస్ వద్ద ఈసారి ఈ చిత్రం ఏకంగా ?1000 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టడం ఖాయమనే అంచనాలు ట్రేడ్ వర్గాల్లో బలంగా వినిపిస్తున్నాయి. ఈ సీక్వెల్‌లో మిథున్ చక్రవర్తి, ఎస్.జె. సూర్య, విద్యాబాలన్, రమ్యకృష్ణ వంటి భారతీయ సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. అనిరుధ్ రవిచందర్ అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ సినిమాను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్తుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు. దసరా రేసులో అడుగుపెడుతున్న రజనీకాంత్ ఈసారి ఏ స్థాయి రికార్డులను తిరగరాస్తారో చూడాలి!

## హైదరాబాద్‌లో చిరంజీవి కొత్త మల్టీప్లెక్స్



సినిమా రంగంలో తనదైన ముద్ర వేసిన మెగాస్టార్ చిరంజీవి, ఇప్పుడు థియేటర్ వ్యాపారంలోకి అడుగుపెడుతున్నారు. ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ ఏషియన్ సినిమాస్‌తో కలిసి హైదరాబాద్‌లో అత్యంత అధునాతన మల్టీప్లెక్స్‌లను నిర్మించేందుకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ వార్త సినీ వర్గాల్లోనూ, అభిమానుల్లోనూ విశేష ఆసక్తిని రేకెత్తిస్తోంది. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద స్క్రీన్‌తో భారీ మల్టీప్లెక్స్ నిర్మాణానికి ప్రణాళికలు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తయ్యేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉండటంతో.. అంతలోనే నగర సినీ ప్రేక్షకులకు అత్యాధునిక థియేటర్ అనుభవాన్ని అందించే దిశగా మరో మల్టీప్లెక్స్‌ను సిద్ధం చేస్తున్నారు. కుషాయిగూడలోని ప్రముఖ టల్లూరి థియేటర్లను ఆధునీకరించి 'ఏషియన్ మెగాస్టార్ సినీప్లెక్స్'గా మార్చేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆధునిక సౌకర్యాలతో పాటు అధునాతన సౌండ్, ప్రొజెక్షన్ టెక్నాలజీతో ఈ మల్టీప్లెక్స్‌ను కొత్త రూపంలో తీర్చిదిద్దుతున్నారు. పనులు పూర్తిచేసి 2027 సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకులకు అందుబాటులోకి తీసుకురావాలని నిర్వాహకులు లక్ష్యంగా పెట్టుకున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339